


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 07 మే 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 48 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మనీలాండరింగ్ కేసులో భారతీయ బిలియనీర్‌కు ఐదేళ్ల జైలు

➢ 2వ పేజిలో..

# ఆర్టీసీ సమ్మె వాయిదా

**ముగ్గురు ఐఎఎస్‌లతో కమిటీ.. మంత్రి పొన్నంతో చర్చల అనంతరం జెఏసి వెల్లడి**



హైదరాబాద్, మే6 (అక్షరం న్యూస్)
తెలంగాణలో ఆర్టీసి సమ్మె వాయిదా పడింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో జరిపిన చర్చలు సఫలం కావడంతో ఆర్టీసి కార్మిక సంఘాల నేతలు సమ్మెను వాయిదా వేస్తున్నట్లు- ప్రకటించారు. రేపటి నుంచి రాష్ట్రంలో సమ్మె చేయనున్నట్లు- కార్మిక సంఘాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చర్చలకు పిలుపునివ్వడంతో మంగళవారం తమ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తో కార్మిక సంఘాల నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లారు. పలు సమస్యలపై చర్చించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్టాడుతూ.. సమ్మె ఆలోచన విరమించుకోవాలని కార్మిక సంఘాల నేతలకు విజ్ఞప్తి చేశారు. సమ్మెకు వెళ్లి ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని కోరారు. ఇప్పుడిప్పుడే సంస్థ కోలుకుంటుందని.. సమ్మె చేస్తే నష్టం జరుగు తుందని చెప్పారు. కార్మికుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. త్వరలోనే కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి చెప్పడంతో తాత్కాలికంగా సమ్మెను వాయిదా వేస్తున్నట్లు కార్మిక సంఘాల నేతలు వెల్లడించారు. నేటి నుంచి సమ్మె చేయాలని నిశ్చయించుకున్న ఆర్టీసీ జేఏసీ నాయకులతో రాష్ట్ర రవాణా శాఖా మంత్రి

➢ మిగతా 2వ పేజిలో..



# తెలంగాణ కులగణను అనుసరించండి

**మోడీకి ఖర్గే సుదీర్ఘ లేఖ**

న్యూఢిల్లీ,మే6((అక్షరం న్యూస్)
దేశవ్యాప్తంగా కులగణన జరపడానికి అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరపాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోడీ ప్రభుత్వాన్ని కోరారు. అందరి అభిప్రాయాలతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ మేరకు ఆయన మోడీకి లేఖ రాశారు. దేశంలో మొట్టమొదటిసారిగా కులగణను తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. కేంద్ర హోంమంత్రిత్వశాఖ తెలంగాణ కులగణన నమూనాను అనుసరించాలని ఖర్గే లేఖలో మోడీ ప్రభుత్వాన్ని కోరారు. తుది కుల గణన నివేదికలో ఏదీ దాచిపెట్టవద్దని.. ప్రతి కులం యొక్క సామాజిక,

➢ మిగతా 2వ పేజిలో..

# సిబిఐ చీఫ్‌గా ప్రవీణ్ సూద్ కొనసాగింపు

**మరో ఏడాది పదవీకాలం పొడిగింపు**



న్యూఢిల్లీ,మే6 (అక్షరం న్యూస్)
కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ చీఫ్‌గా ప్రస్తుత డైరెక్టర్ ప్రవీణ్ సూద్ మరో ఏడాదిపాటు కొనసాగనున్నారు. ఈ మేరకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఆయన పదవీకాలం మరో ఏడాది పొడిగించారు. ఈ మేరకు డిఓపిటి త్వరలో ఉత్తర్వులు ఇవ్వనుంది. ఈనెల 25తో ప్రవీణ్ సూద్ రెండేళ్ల పదవీకాలం ముగియనుంది. ఈ క్రమంలో ఆయన పదవీ కాలం మరో ఏడాది పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. 2023, మే 25న సీబీఐ డైరెక్టర్‌గా ప్రవీణ్ సూద్ నియమితులయ్యారు. కాగా నూతన డైరెక్టర్ నియామకంపై సెలెక్ట్ కమిటీ- సమావేశంలో ఏకాభిప్రాయం కుదర లేదు. నూతన సీబీఐ డైరెక్టర్ నియామకం కోసం సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాలతో కుడిన సెలెక్ట్ కమిటీ సమావేశమైం ది. తదుపరి డైరెక్టర్ కోసం పలువురు పేర్లతో డివోపిటి జాబితాను రూపొందించింది. ప్రతిపాదిత అధికారుల పేర్లపై సెలెక్ట్ కమిటీలో చర్చ జరిగింది. ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ప్రస్తుత డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పదవీ కాలాన్ని మరో సంవత్సరం పొడిగించాలని

➢ మిగతా 2వ పేజిలో..

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి

- అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉంది
- గత ప్రభుత్వం నిర్వాకంపైనే సిఎం మాట్లాడారు
- ఉద్యోగుల రిటైర్మెంట్ ఎందుకు పెంచారో తెలియదా?
- కాళేశ్వరం కోసం లక్షకోట్లు ఎందుకు పెట్టారో తెలియదా
- కెటిఆర్ వ్యాఖ్యలపై మీడియా చిట్‌చాట్‌లో శ్రీధర్ బాబు

**హైదరాబాద్, మే6** (అక్షరం న్యూస్)
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి అని.. గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ఇబ్బంది పడుతున్నామని గుర్తు చేశారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలు,అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉందని అందుకు సిఎం అలా మాట్లాడి ఉంటారని అన్నారు. మీడియాతో మంత్రి చీట్‌చాట్ నిర్వహించారు. బీజేపీ వాళ్లు దిగి పోండి అంటున్నారు.. బీజేపీ కేంద్రంలో పాలన చేతకాకపోతే దిగమను. పెహల్గం వైఫల్యంకి దిగిపో అనాలా.. బీజేపీ ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా..? మోడీ విదేశాలకు పోతే.. లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఒకరిద్దరు బెదిరించినట్టు- మాట్లాడారు .. దానికి హార్ట్ అయ్యి ఉంటారన్నారు. హెలికాప్టర్ ప్రభుత్వం అద్దెకు తీసుకుందని.. మంత్రులు జిల్లాలు తిరిగితే... కార్ల కంటే హెలికాప్టర్ ఖర్చు తక్కువన్నారు. ఇప్పుడున్న హెలికాప్టర్ గత ప్రభుత్వం హయంలోనే అద్దెకు తీసుకున్నారని,వాళ్లు తిరగకుండా రెంట్ కట్టారని చెప్పారు... తాము వాడుతున్నట్లు- వెల్లడించారు. సీఎం ఆవేదనతో మాట్లాడటానికి గల కారణాన్ని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. ప్రజా సంక్షేమం కోసం ఆలోచించి సీఎం మాట్లాడారు. చిన్నాభిన్నం చేసిన ఆర్థిక విధానం చూసి ఆవేదనతో మాట్లాడారు. నేను ఇచ్చిన మాట ప్రకారం అన్ని పనులు చేయాలి ... డబ్బులు లేవనే ఆవేదన సీఎంలో ఉంది. బీఆర్ఎస్ వాళ్లకు పేగు బంధం ఉంటే... జీతాలే సరిగా వేయలేదు. వాళ్లకు ప్రేమ ఉన్నట్టా..? మేం రాగానే డీఏ ఇచ్చాం. వాళ్ళలాగా మేము వదిలేయలేదు. కార్పొరేషన్

➢ మిగతా 2వ పేజిలో..

# పహల్గామ్ దాడి.. మోడీకి ముందే తెలుసు

- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సంచలన వ్యాఖ్యలు
- ఖర్గే వ్యాఖ్యలపై మండపడ్డ బిజెపి నేతలు

**న్యూఢిల్లీ, మే6** (అక్షరం న్యూస్) : పహల్గాం ఉగ్రదాడి ఘటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. హహల్గాం ఉగ్రదాడి ఘటనకు మూడు రోజులకు ముందే ఇంటెలిజెన్స్ సమాచారం అందడటంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారని అన్నారు. జార్ఖాండ్‌లోని రాంచీలో మంగళవారంనాడు జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ ఆరోపణలు చేశారు. ఇంటెలిజెన్స్ వైఫల్యం ఉంది. ప్రభుత్వం కూడా దీనిని అంగీకరించింది. ఇంటెలిజెన్స్ పటిష్టం చేసుకుంటామని

➢ మిగతా 2వ పేజిలో..

# బిఆర్ఎస్ అభివృద్ధి గాలి బుడగ

- అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి చేశారు
- నాటి ఆర్టీసీ సమ్మెతో ఎంతమంది చనిపోయారు
- కెసిఆర్ నిర్వాకం వల్ల నెలకు 6వేల కోట్లు వడ్డీ కడుతున్నాం
- కెటిఆర్ వ్యాఖ్యలపై ఘాటుగా తిప్పికొట్టిన సీతక్క, చామల

హైదరాబాద్,మే 6(అక్షరం న్యూస్)
గత ప్రభుత్వం కొన్ని వర్గాలకే కొమ్ముకాసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని మంత్రి సీతక్క విమర్శించారు. కేసీఆర్ అప్పు.. తెలంగాణ భవిష్యత్తుకు ముప్పుగా దాపురించిందన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్ల నెలకు 6 వేల కోట్ల ప్రజాధనాన్ని అప్పుల చెల్లింపుల కోసం మళ్లించాల్సి వస్తోందని తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి సీతక్క , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వీరు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై అనవసర వ్యాఖ్యలతో కేటీఆర్ తన అసహనాన్ని ప్రదర్శిస్తున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అయితే.. పత్తా లేకుండా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. సత్తా ఉంటే అసెంబ్లీకి వచ్చి సత్తా నిరూపించుకోవాలని హితవుపలికారు. ఉద్యోగుల పోరాటాన్ని వాడుకున్న చరిత్ర బీఆర్ఎస్‌దని అంటూ మండిపడ్డారు. 40 మంది ఆర్టీసీ కార్మికుల ఉసురు తీసింది మీరు కాదా? అని ప్రశ్నించారు. ఉపాధ్యాయ, ఉద్యోగ నాయకుల ఇంటి తలుపులు పగుల గొట్టింది ఎవరు కేటీఆర్ అని నిలదీశారు. ఎందరో ఉద్యమకారులను అవమానపరిచి బయటకు పంపిన చరిత్ర గులాబీ పార్టీదని మండిపడ్డారు. అప్పులు, అమ్మకాలు తప్ప బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యమంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఒక గాలి బుడగ అని ఎన్నికల్లో ప్రజలే తేల్చారన్నారు. బీఆర్ఎస్ అప్పుల మూలంగా ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. అయినా ఎక్కడా సంక్షేమానికి లోటు లేకుండా చూస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కేటీఆర్‌కు మైండ్ దొబ్బిందని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి కూడా మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల గురించి సీఎం మాట్లాడారని.. కేటీఆర్‌కు మెడ, కాళ్ల నొప్పులు దెబ్బకే పోయాయంటూ ఎద్దేవా చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారన్నారు. సమ్మె చేయొద్దు.. రాష్ట్రం బాగు చేసుకుందాం అని సీఎం చెప్పారని.. గతం లో 52 రోజులు సమ్మె చేస్తే.. కేసీఆర్ ఒక్క రోజు బయటికి రాలేదని గుర్తు చేశారు. సమ్మె చేస్తున్న వారిని నానా బూతులు ఆ నాడు తిట్టిండని తెలిపారు. రేవంత్ లా సౌమ్యంగా ఎప్పుడు చెప్పలేదన్నారు. ఆ రోజుల్లో సమ్మె చేస్తే ఉద్యోగ సంఘాల్లో శ్రీనివాస్ గౌడ్‌ను ఎమ్మెల్యే చేశారన్నారు. ఉద్యోగ సంఘం నేతలను మాట్లాడకుండా చేశారని మండిపడ్డారు. మిగులు రాష్ట్రాన్ని ఇస్తే 8 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. వాస్తవ పరిస్థితులు చెప్పే ప్రయత్నం సీఎం చేశారని చెప్పుకొచ్చారు. ఎన్నడూ కేటీఆర్ ఊరికే లేరని.. ప్రతీరోజు తప్పుడు ప్రచారమే చేశారని ఫైర్

➢ మిగతా 2వ పేజిలో..

## పహల్గామ్ దాడి..మోడీకి ముందే తెలుసు

**మొదటిపేజీ తరువాయి..** వాళ్లే చెప్పారు. అయితే దాడికి మూడు రోజుల ముందే ప్రధానికి నిఘా సమాచారం అందినట్టు నాకు తెలిసింది. దాంతోనే ఆయన జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఈ విషయాన్ని వార్తా పత్రికల్లో కూడా చూశాను. దీనిపై ప్రధాని సమాధానం చెప్పాలని అన్నారు. ఏదేమైనా పహల్గాం దాడికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌పై ఎటువంటి చర్య తీసుకున్నా ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతుగా నిలుస్తుందని అన్నారు. రాంచీ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ మాటలు మాట్లాడారు.
పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన విమర్శలపై భాజపా తీవ్రంగా స్పందించింది. భద్రతా బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేసింది. కాంగ్రెస్ చేసిన ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని భాజపా అధికార ప్రతినిధి తుహిన్ సిన్హా మీడియాతో అన్నారు. ఉగ్రవాదంపై పోరు నిర్ణయాత్మక దశకు చేరుకున్న సమయంలో ప్రధాని మోదీ, కేంద్రప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని మరో నేత ప్రశ్నించారు. పాకిస్థాన్‌పై దాడి విషయంలో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా మేం మద్దతు ఇస్తామని చెప్తూనే.. మరోవైపు దేశాన్ని బలహీన పరిచే ప్రయత్నం చేస్తున్నారు. పహల్గాం ఘటన విషయంలో ప్రధానిపై విమర్శలు చేయడం దురదృష్టకరమని భాజపా సీనియర్ నేత రవిశంకర్ మండిపడ్డారు. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన తర్వాత పాక్ నడ్డివిరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దీనిపై విమర్శలు చేయడంపై కాంగ్రెస్ తీరును బిజెపి ఎండగట్టింది.

## సచివాలయంలో కలాం విగ్రహావిష్కరణ

**అమరావతి, మే6 :** ఏపీ సచివాలయంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం ఆవిష్కరించారు. వైబ్రాంట్స్ ఆఫ్ కలాం సంస్థ తయారు చేసిన విగ్రహాల్ని రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. జూలై 27న అబ్దుల్ కలాం వర్ధంతి రోజున ఈ విగ్రహాలను ఉమ్మడి 13 జిల్లాల్లో ఆవిష్కరించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోమొత్తం 25 కలాం విగ్రహాలను ఆవిష్కరించాలని భావిస్తున్నామని ఈ సందర్భంగా వైబ్రాంట్స్ ఆఫ్ కలాం ప్రతినిధి విజయ్ తెలిపారు.సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా 20 అడుగుల అబ్దుల్ కలాం విగ్రహాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. యువతకు స్ఫూర్తిని ఇచ్చేలా ఈ విగ్రహాల ఏర్పాటు ఉంటుందని విజయ్ పేర్కొన్నారు.

## అటవీ భూములపై సమాధానం చెప్పండి

### సజ్జలను డిమాండ్ చేసిన సోమిరెడ్డి

**అమరావతి, మే6 :** వైసీపీ ప్రభుత్వ హయాంలో సకల మంత్రిగా వ్యవహరించిన సజ్జల రామకృష్ణా రెడ్డిపై టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆనాడు అధికారం ఉందని ఎగిరిపడిన తాడేపల్లి క్లర్క్..ఇప్పుడు ఏ కలుగులో దాక్కున్నాడు అంటూ ఫైర్ అయ్యారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లూ బ్లూ మీడియాను పార్టీ ఆఫీసుకు పిలిపించుకుని ఇంటర్వ్యూల మీద ఇంటర్వ్యూలు ఇచ్చిన సజ్జల నోరు నేడు ఎందుకు మూగబోయిందని ప్రశ్నించారు. నాడు చంద్రబాబు నాయుడుపైనా, నాటి ప్రతిపక్ష పార్టీల ప్రజా పోరాటాలపైనా నీతి మాలిన వ్యాఖ్యలు చేసిన సజ్జల రామకృష్ణారెడ్డి... 64 ఎకరాల అటవీ, ఎసైన్డ్ భూముల కబ్జాపై సమాజానికి సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. అధికారం ఉన్నప్పుడు ఎగిరిపడిన ఆ తాడేపల్లి క్లర్క్.. తప్పులు, నేరాలు,ఘోరాలు చేశాడు కాబట్టే నేడు కలుగులో దాక్కున్నాడని అన్నారు. అటవీ భూమలు మింగేసిన సజ్జలపై కూటమి ప్రభుత్వం చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు.

## రేవంత్ రెడ్డిని కలిసిన స్విట్జర్లాండ్ రాయబారి

**హైదరాబాద్, మే6 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్విట్జర్లాండ్ రాయబారి శ్రీమతి మాయా తిస్సాఫీమర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం హైదరాబాద్‌కు వచ్చిన ఆమె సిఎను ఆయన నివాసంలో కలిసారు. ఈసందర్భంగా సిఎం ఆమెకు శాలువా కప్పి మెమెంటో బహుకరించారు. ఇక్కడ అందాల పోటీలు నిర్వహించడంపై అభినందించారు.

## మనీలాండరింగ్ కేసులో భారతీయ బిలియనీర్‌కు ఐదేళ్ల జైలు

**దుబాయ్, మే6 :** మనీలాండరింగ్ కేసులో దుబాయ్‌లో నివసిస్తున్న భారతీయ బిలియనీర్ బల్వీందర్ సింగ్ సాహ్నికి అక్కడి కోర్టు ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. షెల్ కంపెనీల నెట్‌వర్క్ ద్వారా మిలియన్ దిర్హామ్‌లను లాండరింగ్, అనుమానస్పద లావాదేవీలకు పాల్పడినందకు బల్వీందర్‌కు ఈ శిక్షపడింది. అంతేకాక.. ఈ ప్రముఖ వ్యాపారవేత్తకు 5లక్షల ఆఊఉ (రూ.1.14 కోట్లు-)తో పాటు- 150 మిలియన్ ఆఊఉ(రూ.344 కోట్లు-) జరిమానా విధించింది. ఈ శిక్షా కాలం పూర్తయిన తర్వాత దేశం వదిలి పోవాలని కోర్టు ఆదేశించింది. మనీలాండరింగ్ కేసులో సాహ్నితో పాటు-.. అతని కొడుకుతో కలిపి మరో 32 మంది ఉన్నట్లు- తెలుస్తోంది. ఇందులో కొందరు తప్పించుకుని తిరుగుతున్నట్లు- సమాచారం.

## భారత్-బ్రిటన్ మధ్య వాణిజ్య ఒప్పందం

### చారిత్రాత్మక ఒప్పందపై మోడీ హర్షం

**న్యూఢిల్లీ, మే6 :** భారత్-బ్రిటన్ మధ్య చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఇరు దేశాలు ఎంతో కాలంగా ఎదురుచూస్తోన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎట్టకేలకు కుదిరింది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ఇరుదేశాలు సంతకం చేశాయి. ఈ విషయాన్ని ప్రధాని మోడీ స్వయంగా వెల్లడించారు. ఈ మేరకు సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసిన మోడీ.. భారత్-బ్రిటన్ మధ్య చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదరడంపై హర్షం వ్యక్తం చేశారు. భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం విజయవంతంగా కుదిరింది. ఈ అగ్రిమెంట్ రెండు దేశాలకు లాభాదాయకం. బ్రిటన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చారిత్రాత్మక మైలురాయి. ఇది మా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుతుంది. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టు-బడి, వృద్ధి, ఉద్యోగ సృష్టి, ఆవిష్కరణలను ఉత్ప్రేరకపరుస్తుందని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

## రైలుబోగీలోసీటు దక్కిన వారు మరొకరిని రానివ్వరు

### భారత్‌లో రిజర్వేషన్లు కూడా అంతే

### రిజర్వేషన్లపై జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, మే6 :** రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఓబీసీ రిజర్వేషన్లపై వాదనల సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై జరిగిన వాదనల సందర్భంగా పలు వ్యాఖ్యలు చేశారు. సామాజికంగా, రాజకీయంగా వెనకబడిన వర్గాల (ఓబీసీ) రిజర్వేషన్ల గురించి సీనియర్ అడ్వకేట్ గోపాల్ శంకరనారాయణనన్ వాదిస్తున్న సందర్భంలో జస్టిస్ సూర్యకాంత్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లు రైలు భోగీ లాంటివి. సీట్లు దొరికించుకున్న వాళ్లు మరొకరిని రానివ్వరని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. మహారాష్ట్రలో రాజకీయంగా వెనకబడ్డారా లేదా నిర్ధారించకుండా బంతియా కమిషన్ ఓబీసీలకు రిజర్వేషన్ ఇచ్చిందని అడ్వకేట్ శంకరనారాయణన్ వాదించారు.

# ఆర్టీసీ సమ్మె వాయిదా

**మొదటిపేజీ తరువాయి..** పొన్నం ప్రభాకర్ జరిపిన చర్చలు సఫలమయ్యాయి. జేఏసీ నేతల డిమాండ్లను సమ్మతి తెలపడంతో ప్రస్తుతానికి సమ్మె విరమించుకున్నట్లు వారు ప్రకటించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ముగ్గురు ఐఏఎస్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోకేశ్ కుమార్, కృష్ణభాస్కర్, నవీన్ మిత్తల్ ఉంటారు. కమిటీ- ఉద్యోగ సంఘాలతో చర్చించి వారంలోగా పరిష్కారం చూపాలని సర్కార్ ఆదేశాలిచ్చింది. తమ డిమాండ్లను తీర్చకపోతే ఈ నెల మే 7వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసీ జేఏసీ నేతలు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో వెంటనే ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగులకు బహిరంగ లేఖ రాసింది. ఇప్పుడిప్పుడే ఆర్థికంగా పుంజుకుంటు-న్న ఆర్టీసీని సమ్మె ద్వారా దెబ్బతీయవద్దని కోరింది. అలా కాకుండా మొండిగా సమ్మెకు దిగితే మాత్రం కఠిన చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. ఎస్మా చట్టం ప్రకారం ఆర్టీసీలో సమ్మెలు చేయడం నిషేధం. ఇదిలా ఉంటే, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఉద్యోగులతో జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. తమ డిమాండ్లకు మంత్రి సానుకూలంగా స్పందించడంతో ఉద్యోగ సంఘాలు సమ్మెను వాయిదా వేసుకున్నాయి. ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె వాయిదా వేస్తున్నట్లు- సచివాలయం మీడియా పాయింట్ వద్ద వెల్లడించారు. ప్రభుత్వంతో సుధీర్ఘంగా జరిపిన చర్చలు సఫలమయ్యామని ప్రకటించారు. పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, సీపీఐ ఎమ్మెల్యే సాంబశివరావులతో అనేక అంశాలపై చర్చించినట్లు- పేర్కొన్నారు. ఆర్టీసీ యూనియన్ లపై ఆంక్షల తొలగింపు, అన్ని కేటగిరీల్లో ఖాళీ భర్తీ, గుర్తింపు ఎన్నికల నిర్వహణ, కారుణ్య నియామకాలు , ఉద్యోగ భద్రతపై సర్క్యులర్, నేరుగా ఆర్టీసీకే ఎలక్ట్రిక్ బస్సులు, 2025 నుంచి రి-టైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లింపులు, 2017లో రిటైర్ అయిన వారికి వేతన సవరణ ప్రకారం బెనిఫిట్స్ వంటి డిమాండ్లపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు- తెలిపారు. అలాగే 2019 లో సమ్మె కాలంలో ఉద్యోగులపై వేసిన పోలీస్ కేసులను మాఫీ, ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల విలీనం చేయాలని కోరినట్లు- వెల్లడించారు. తమ అని డిమాండ్లను విడతల వారీగా పరిష్కరిస్తామని సర్కార్ హామీ ఇచ్చిందని పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి

**మొదటిపేజీ తరువాయి..** పేరుతో తెచ్చిన అప్పులు కూడా ప్రభుత్వమే కడుతుంది. కేటీఆర్.. ప్రభుత్వం చేసిన అప్పుల గురించే మాట్లాడుతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు, అందాల పోటీలపై మంత్రి శ్రీధర్ బాబు చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చలకు దారితీస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన విషయాలను ఉన్నది ఉన్నట్టుగా చెప్తారని, అందువల్ల ఆయనపై అనవసరమైన ఆరోపణలు చేయడం సరైంది కాదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక తప్పిదాలను సరిచేస్తున్నామని సీఎం చెప్పడం, రాష్ట్రానికి అవసరమైన మార్పులు తీసుకురావడంలో ఆయన తీవ్రంగా కృషి చేస్తున్నారని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వంపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు చేస్తూ, ఈ పార్టీకి పాలించే అర్హత ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఏ వ్యవస్థను కూడా హ్యాండిల్ చేయని బీజేపీకి పాలించే అర్హత ఎక్కడిదన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాల్సి వస్తుందని బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచారని గుర్తు చేశారు. మాకు ప్రభుత్వాన్ని నడిపే సత్తా ఉందో లేదో ప్రజలకి తెలుసని ఆయన అన్నారు. ఇది, ప్రభుత్వానికి ఉన్న బాధ్యతలను, ఉద్యోగుల సంక్షేమాన్ని గుర్తు చేస్తుందన్నారు. అందాల పోటీల గురించి మాట్లాడుతూ ఇవి అందానికి సంబంధించినవి కాదన్నారు. వ్యక్తిత్వానికి సంబంధించినవని మంత్రి చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు పేరుతెచ్చే అందాల పోటీలను గౌరవంగా భావించడం, రాష్ట్రానికి ఉన్న ప్రత్యేకతను ప్రదర్శించడంలో సహాయపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.కవిత మాట్లాడిన అంశాలపై కూడా మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ, ఆమె బీఆర్ఎస్ స్ట్రాటజీ ప్రకారమే మాట్లాడుతుందన్నారు. బీఆర్ఎస్ నేతలెప్పుడూ మాకు ప్రత్యర్థులేనని, కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం చేయడం లేదంటే ఎవరైనా నమ్ముతారా అని ప్రశ్నించారు. దీంతోపాటు- స్మితా సబర్వాల్ పై మాకు ఎలాంటి కక్ష్య లేదన్నారు. మాకు అయినా, అధికారులకు అయినా కొన్ని నిబంధనలు ఉంటాయన్నారు. అందాల పోటీల ఖర్చుకు, ఉద్యోగస్థుల సమస్యకు ఏంటి సంబంధమని ప్రశ్నించారు. తెలంగాణ గురించి అనేక మందికి తెలియజేయాలనేదే సీఎం ఉద్దేశమని, ఈ క్రమంలో అందా పోటీల గురించి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రాన్ని దివాళా తీయించింది కేసీఆర్ అని.. దాని నుంచి బయట పడేసే పని మేము చేస్తున్నామని శ్రీధర్ బాబు అన్నారు. సెక్రటేరియట్ హోం ఐతే.. వాళ్ళు ఉండేది ఫార్మ్ హౌసా..? ఉద్యోగస్తులు మా సోదరులు.. మా మిత్రులే. ఆలస్యం అయినా.. అన్ని సమస్యలు పరిష్కారం చేస్తాం. తెలంగాణ లోనే కాదు..దేశ వ్యాప్తంగా ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. అయినా.. వనరులు పెంచి.. నిధులు తెచ్చే పనిలో ఉన్నాం. లక్ష కోట్లు తెచ్చి కాళేశ్వరంలోనే పెట్టారు కేసీఆర్. అప్పులు.. చెప్పకపోతే ప్రజలకు తెలియాలి కదా.మేము యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆలోచనతో ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మవోయిస్టుల ఎన్‌కౌంటర్లపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. మావోయిస్టులతో మా కుటుంబానికి అన్యాయం జరిగింది. కానీ ఇంకో కుటుంబానికి అన్యాయం జరగొద్దనేది మా ఆలోచన. శాంతి చర్చలు కోరడం తప్పు కాదు. మా ప్రభుత్వమే గతంలో మావోయిస్టుల తో చర్చ చేసిందని గుర్తు చేశారు.

## సిబిఐ చీఫ్‌గా ప్రవీణ్ సూద్ కొనసాగింపు

➢ మొదటి పేజి తరువాయి

కేంద్రం నిర్ణ యం తీసుకుంది. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. సౌత్ బ్లాక్‌లోని ప్రధాని కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. పహల్గాం దుర్ఘటన అనంతరం తలెత్తిన పరిస్థితులు, సైన్యం సన్నద్ధతపై రాహుల్‌తో అభిప్రాయాలు పంచుకున్నట్టు సమాచారం. ఈ సందర్భంగా రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. నిజానికి ఈ సమావేశం సీబీఐ తదుపరి చీఫ్ ఎంపిక కోసం జరిగింది. సీబీఐ చీఫ్‌ను ప్రధాని, ప్రతిపక్ష నేత, ప్రధాన న్యాయమూర్తులతో కూడిన కమిటీ- ఎంపిక చేయాల్సి ఉంది. దాంతో రాహుల్‌తో పాటు- సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా కూడా ప్రధాని కార్యాలయానికి వచ్చారు. ప్రస్తుత సీబీఐ చీఫ్ ప్రవీణ్ సూద్ ఈ నెలలో పదవీ విరమణ చేయాల్సి ఉంది. సీబీఐ డైరెక్టర్ పదవీకాలం సాధారణంగా రెండేళ్లు ఉంటుంది. అయితే, ప్రత్యేక పరిస్థితుల్లో దీనిని ఐదేళ్ల వరకు పొడిగించే వెసులుబాటు చట్టంలో ఉంది. కర్ణాటక కేడర్‌కు చెందిన 1986 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ప్రవీణ్ సూద్, గతంలో ఆ రాష్ట్ర డీజీపీగా పనిచేశారు.

## బలూచిలో భారీ పేలుడు

**మొదటిపేజీ తరువాయి..** ఆర్మీ వాహనమే లక్ష్యంగా అలాంటి తరహా దాడే జరిగింది. ఈ ఘటనపై పాక్ ఆర్మీ విచారణ మొదలుపెట్టింది. కాగా, బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ గత కొంతకాలంగా పాకిస్తాన్ నుంచి బలూచిస్తాన్ స్వాతంత్య్రం పోరాడుతోన్న విషయం తెలిసిందే. గతంలో పాకిస్తాన్ ఆర్మీ సిబ్బంది, భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకుని బీఎల్ఏ ఇటు-వంటి దాడులను చేసింది. 2025, మార్చిలో బలూచిస్తాన్‌లో ఏకంగా జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను బీఎల్ఏ వేర్పాటు-వాదులు హైజాక్ చేయడం సంచలనం రేపింది. పాకిస్తాన్ ఆర్మీ, భద్రతా దళాలను టార్గెట్ చేసుకుని దాడి చేయడం బీఎల్ఏకు అలవాటే కావడంతో.. తాజాగా జరిగిన దాడి వెనక కూడా వీరి హస్తమే ఉన్నట్లు- అధికారులు అనుమానిస్తున్నారు.

## తెలంగాణ కులగణను అనుసరించండి

➢ మొదటి పేజి తరువాయి

ఆర్థిక డేటాను ప్రజలకు చేరువలో ఉంచాలి అని ఆయన మోడీ ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రిజర్వేషన్లకు సంబంధించిన విషయంపై కూడా ఖర్గే లేఖలో పేర్కొన్నారు. ఆగస్టు 1994 నుండి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో తమిళనాడు రిజర్వేషన్ల చట్టం మాత్రమే రక్షించబడింది. అదే మాదిరిగా.. ఇతర రాష్ట్రాల చట్టాలను కూడా మన రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలి అని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ, ఓబిసి రిజర్వేషన్లలో 50 శాతం పరిమితిని కూడా రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించేందుకు కులగణన సర్వే ద్వారా స్పష్టమవుతుందని ఆయన లేఖలో తెలిపారు. ఈ కులగణన సర్వే ద్వారా ప్రైవేట్ విద్యా సంస్థల్లో కూడా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పించే ఆర్టికల్ 15(5)ను అమలు చేయాల్సిన అవసరం నెలకొంటు-ంది అని ఖర్గే లేఖలో పేర్కొన్నారు. న్నత విద్యా శాఖకు గ్రాంట్ల డిమాండ్లపై మార్చి 25, 2025న సమర్పించిన 364వ నివేదికలో విద్య, మహిళలు, పిల్లలు, యువత, క్రీడల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ- ఆర్టికల్ 15(5)ని అమలు చేయడానికి కొత్త చట్టాన్ని సిఫార్సు చేసిందని ఖర్గే పేర్కొన్నారు.
??సామాజిక న్యాయం అనే అంశాన్ని లేవనెత్తినందుకు ప్రధాని మోడీ, ఆయన సహచరులు కాంగ్రెస్‌పై దాడి చేశారు. అయినప్పటికీ మన రాజ్యాంగ ప్రవేశికలో ప్రతిజ్ఞ చేసినట్లు-గా ఆర్థిక న్యాయం, హోదా, అవకాశాల సమానత్వాన్ని నిర్ధారించడానికి కులగణన ఖచ్చితంగా అవసరం అని ఖర్గే నొక్కి చెప్పారు. మన సమాజంలో వెనుకబడిన అణగారిన వర్గాలకు వారి హక్కులను అందించే కులగణన వంటి ప్రక్రియను నిర్వహించడం ఏవిధంగానూ విభజనగా పరిగణించకూడదు అని ఖర్గే తన లేఖలో పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ అభివృద్ధి గాలి బుడగ

➢ మొదటి పేజి తరువాయి

. రేవంత్ లా సౌమ్యంగా ఎప్పుడు చెప్పలేదన్నారు. ఆ రోజుల్లో సమ్మె చేస్తే ఉద్యోగ సంఘాల్లో శ్రీనివాస్ గౌడ్‌ను ఎమ్మెల్యే చేశారన్నారు. ఉద్యోగ సంఘం నేతలను మాట్లాడకుండా చేశారని మండిపడ్డారు. మిగులు రాష్ట్రాన్ని ఇస్తే 8 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. వాస్తవ పరిస్థితులు చెప్పే ప్రయత్నం సీఎం చేశారని చెప్పుకొచ్చారు. ఎన్నడూ కేటీఆర్ ఊరికే లేరని.. ప్రతీరోజు తప్పుడు ప్రచారమే చేశారని ఫైర్ అయ్యారు. తెలంగాణలో బిల్లులు రావడం లేదని.. అవన్నీ ఆ నాడు కేసీఆర్ పెట్టి పోయారన్నారు. మిగులు రాష్ట్రం ఇస్తే అప్పుల రాష్ట్రం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో దోచుకున్నదే కాకుండా.. మళ్ళీ వచ్చే వాళ్లు పరిపాలన చేయకుండా చేశారన్నారు. 'తెలంగాణ ప్రజలకు లెక్కలు తెలీవని అనుకుంటు-న్నావా కేటీ-ఆర్... మీ హయాంలో ఒకటో తారీకు జీతాలు ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా. లక్ష 50 వేల కోట్లు- అప్పు కట్టాము. మిస్ వరల్డ్‌కు ఖర్చు రూ.250 కోట్లు- కాదు.. రూ.27 కోట్లే. కేటీ-ఆర్.. దోపిడీలో భాగస్వామి. తప్పుడు లెక్కలు చెప్పడం భావ్యం కాదు. మీరు దోచుకున్నంత దేశంలో ఎవరూ దోచుకోలేదు. కేటీ-ఆర్‌కు సిగ్గు శరం లేదు. కాళేశ్వరంలో ఓ అధికారి జైలుకి వెళ్ళాడు. మీరు చెప్తేనే కరెక్ట్ అనేది దుర్మార్గపు ఆలోచన. నీ పగటి కలలు నెరవేరవు. రేపటికి రేపు సీఎం కుర్చీలో కేటీఆర్ కూర్చోలేడు' అంటూ వ్యాఖ్యలు చేశారు. దళితులకు మూడు ఎకరాలు ఎందుకు ఇవ్వలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగో లేకున్నా సీఎం 21 వేల కోట్ల రుణమాఫీ చేసిండు. రుణమాఫీ చేసినందుకు రాహుల్ క్షమాపణ చెప్పాలా. మేనిఫెస్టో గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ఆర్టీసీ సమ్మె 52 రోజులు జరిగితే ఎందుకు మాట్లాడలేదు. రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఇల్లు వద్ద పార్కింగ్ లేక ఇబ్బంది పడుతున్నారు. కేటీఆర్ చెప్పిన 2000 ఎకరాలు తీసుకురావాలి. ఆ 2000 ఎకరాలు బయటపెట్టాలి. పిట్ట కథలు చెబుతుండు. చెల్లెను బయటకు పంపాలి.. బావను పడుకోబెట్టాలి అని చూస్తుండు. సీఎం ప్రజల సమస్యలు పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తుండు. కేసీఆర్ చేప్పిందే చెప్పి వన్ మ్యాన్ షో చేసిండు. దెబ్బ తాకి మెదడు దొబ్బిన కేటీఆర్ మాటలు నమ్మొద్దని ఎంపీ చామల కిరణ్ స్పష్టం చేశారు.

## అకాల వర్షాలతో మామిడి రైతు విలవిల లక్షల్లో నష్టం ప్రభుత్వం ఆదుకోవాలని వినతి




ఓదెల/ పెద్దపల్లి మే 06(అక్షరం న్యూస్) మండలంలోని ఓదెల గ్రామానికి చెందిన మంద కుమారస్వామి ముదిరాజ్ దాదాపు 10 ఎకరాల మామిడి తోటను లీజుకు తీసుకొని జీవన ఉపాధి పొందుతున్నాడు సోమవారం రాత్రి ఉరుములతో కూడిన గాలి దుమారం పెద్ద ఎత్తున రావడంతో చేతికి వచ్చిన మామిడి కాయలు ర్యాలీ దాదాపు పది నుంచి పదిహేను లక్షల నష్టం వాటిలిందని మామిడి రైతు కన్నీరు మునీరుగా విలపిస్తున్నాడు ఈ సందర్భంగా మామిడి రైతు మంద స్వామి ముదిరాజ్ మాట్లాడుతూ. అకాల వర్షంతో నష్టం జరగడంతో తమ కుటుంబం వీధిన పడే అవకాశం ఉందని పెద్ద ఎత్తున నష్టం జరగడంతో కుటుంబం పరిస్థితి అయోమయ పరిస్థితిలో ఉందని ఈ విషయంపై ప్రభుత్వం పరిశీలన చేసి నష్టపరిహారం అందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని రైతు కోరారు

## రైతుల పేర్లు ట్యాబ్ లో నమోదు చేయాలి ఏ డి ఏ



ఓదెల/ పెద్దపల్లి మే 06(అక్షరం న్యూస్)

ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత రైతుల పేర్లు ట్యాబ్ లో నమోదు చేయాలని వ్యవసాయ అధికారి శ్రీనాథ్ సూచించారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించారు అనంతరం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఎప్పటికప్పుడు తరలించేందుకు తగినన్ని లారీలను సమకూర్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెంటనే ధాన్యం పూర్తిగా తరలించేందుకు పనిచేయాలని అన్నారు అదేవిధంగా వరి ధాన్యం కొనుగోలు తర్వాత రైతుల పేర్లను ఎప్పటికప్పుడు ట్యాబ్ లో నమోదు చేయాలని సెంటర్ ఇన్చార్జిలను సూచించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ కిరణ్ తో పాటు రైతులు కేంద్ర విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ షిరిడి సాయి మందిరం 30వ వార్షికోత్సవం..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే6/వైరా (అక్షరంన్యూస్ )

వైరా పట్టణంలోని సాయి నగర్ లో ఉన్న శ్రీ షిరిడి సాయి మందిరం 30 వార్షికోత్సవం శ్రీ బ్రహ్మసూత్రాత్మక శ్రీ భవాని శంకర్ స్వామి వారి ద్వితీయ వార్షికోత్సవం మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు 1995 సంవత్సరం స్వయంగా స్థల నిర్ణయం చేసిన చోట విగ్రహ ప్రతిష్ట జరిపి నేటికీ 30 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పాలాభిషేకాలు పంచామృత స్థానాభిషేకం నిర్వహించారు ఉదయం 6 గంటల నుండి ఏడు గంటల వరకు బాబా వారికి పంచామృత స్థానాభిషేకం నూతన వస్త్రాలంకరణ హారతి నిర్వహించారు మందిరంలో భజన బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు బాబా వారి ఉత్సవిగ్రహమునకు శ్రీ భవాని శంకర్ స్వామి వారికి వచ్చిన భక్తులచే పాలాభిషేకం మరియు అష్టోత్తర పూజలు నిర్వహించారు అనంతరం 12 గంటలకు బాబా వారికి మధ్యాహ్న హారతి నిర్వహించారు తదుపరి భక్తులకు మందిరంలో రెండు కౌంటర్లు ఏర్పాటు చేసి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు అన్న ప్రసాద కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు మహిళ కౌంటర్ ను 5వ వార్డ్ మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత రాయల అన్నపూర్ణ వజినేపల్లి సునీత రాయల రోజా రాయపూడి రజిని ప్రారంభించారు.రెండో కౌంటర్ ను ఆలయ కమిటీ కోశాధికారి లగడపాటి బోస్ మందిర కమిటీ సభ్యులు తలపురెడ్డి గోపాల కృష్ణారెడ్డి మాదినేని దుర్గాప్రసాద్ మిద్దె సుబ్బారావు నల్లమోతు వెంకటేశ్వరరావు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు మోహన్ రెడ్డి తదితరులు ప్రారంభించారు ఈ అభిషేక కార్యక్రమాల్లో శ్రీరామనేని శ్రీనివాసరావు నల్లమోతు లక్ష్మీనారాయణ పెనుగొండ ఉపేందరరావ్ సరిత రంగ సత్యనారాయణ చెరుకూరు శ్రీనివాసరావు మిట్టపల్లి నరసింహారావు కోసూరి శ్యామ్ తదిరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మకు బోనాలు




- **భక్తుల సందడితో కిక్కిరిసిన ఎల్లమ్మ దేవాలయం**

జనగామ జిల్లా /రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)మే 06: మండల కేంద్రంలోని రఘునాథపల్లిలో కొనసాగుతున్న గ్రామదేవతల ఉత్సవాల్లో బాగంగా మంగళవారం గౌడ కులస్తులు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి అత్యంత భక్తి శ్రద్దలతో బోనాలు చేశారు. ఇంటింటి నుంచి మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా డప్పు చప్పుళ్లతో శివసత్తుల పూనకాలతో ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించారు. పాడి పంటలతో చల్లంగా ఉండాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో గౌడ పెద్దలు దుబ్బాక నాగేష్, వై కుమార్ గౌడ్, మల్కపురం లక్ష్మయ్యగౌడ్, కోళ్ల రవిగౌడ్, ఎర్రోళ్ల చిన్నయాదగిరి, కోళ్ల శ్రీను, దుబ్బాక హరీష్, మల్కపురం శ్రీకాంత్, దుబ్బాక అన్వేష్, రంగు రాజు, పూజరి రాజు, చెరుకు నర్సిహులు, తాళ్లపల్లి ప్రభాకర్, మహేందర్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.మహేందర్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



**వైభవంగా కళ్యాణం ....**

శ్రీ రేణుక ఎల్లమ్మ, జమదగ్ని కళ్యాణం వైభవంగా నిర్వహించారు. రాత్రి శ్రీరేణుక ఎల్లమ్మ తల్లికి ఊరుమ్మడిగా డప్పుచప్పుళ్ల మధ్య మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించారు. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో అద్యాత్మిక వాతావరణం నెలకొంది. ఏ ఇంటా చూసినా బందువులతో సందడి నెలకొంది, భక్తులకు ఇబ్బంది కలగకుండా ఎస్సై డి,నరేష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# జాతీయ రహదారుల అభివృద్ధికి సహకరించాలని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి కి మంత్రి తుమ్మల వినతి..




- **సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరి...**
- **కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 6( అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా జాతీయ రహదారుల అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం బేగంపేట విమానాశ్రయంలో మంత్రి తుమ్మల కేంద్రమంత్రి గడ్కరి తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జాతీయ రహదారుల అభివృద్ధి, ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. జాతీయ రహదారుల అభివృద్ధితో ప్రగతికి బాటలు పడుతాయన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు జాతీయ రహదారులను అభివృద్ధి చేసేందుకు సహకరించాలని తెలంగాణ ప్రభుత్వ పక్షాన మంత్రి తుమ్మల కోరారు. జాతీయ రహదారుల అభివృద్ధితో రాష్ట్రాల మధ్య సంబంధాలు పెరగడంతో పాటు ప్రధానంగా వాణిజ్య, పర్యాటక రంగాలు విశేషంగా అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ జాతీయ రహదారుల నిర్మాణంతో రాష్ట్రాల మధ్య దూరా భారం తగ్గుతుందని, అలాగే రెండు తెలుగు రాష్ట్రాలు శరవేగంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా పరుగులు తీస్తుందని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ని జాతీయ రహదారుల అభివృద్ధికి సహకరించాలని కేంద్రమంత్రి కి వివరించారు.\nఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే కి రెండు వైపులా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయడం వల్ల పరిసర నియోజకవర్గ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని కేంద్రమంత్రికి వివరించారు. ప్రజల సౌకర్యార్థం సర్వీసు రోడ్లు ఏర్పాటు చేయించాలని కోరారు.\nజగ్గయ్యపేట నుంచి కొత్తగూడెం వయా వైరా మీదుగా 100 కిలోమీటర్ల జాతీయ రహదారికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే పనులు ప్రారంభం కావడానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ రహదారి నిర్మాణం వల్ల రెండు రాష్ట్రాల మధ్య దూర భారం తగ్గుతుందని, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న భద్రాచలానికి ఇరు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు దూర భారం తగ్గించిన వారం అవుతామని పేర్కొన్నారు. అదేవిధంగా కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు అవుతున్నందున ప్రయాణికులకు కూడా మెరుగైన సౌకర్యం అందుతుందన్నారు. ప్రపంచంలో రెండవ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటు అవుతుందని ఇక్కడికి వచ్చి చదువుకునే విద్యార్థులకు కూడా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా సింగరేణి గనులకు కొలువై ఉన్న కొత్తగూడెంకు జగ్గయ్యపేట నుంచి జాతీయ రహదారి నిర్మాణం వల్ల ఇరు రాష్ట్రాల మధ్య వాణిజ్య, పర్యాటక రంగాల అభివృద్ధికి దోహదపడుతుందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి రాష్ట్ర మంత్రి తుమ్మల వివరించారు.

ఖమ్మం కొరివి రోడ్డు నుంచి అమరావతి నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే కి ఏడు కిలోమీటర్ల లింకు రోడ్డు ను అనుసంధానం చేయాలని కోరారు. ఈ లింకు రోడ్డు వల్ల ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఖమ్మం చుట్టూ ఉన్న నియోజకవర్గాల ప్రజలు ఖమ్మం నగరానికి సులువుగా దూర భారం తగ్గించుకొని చేరుకోవడానికి వీలుంటుందని చెప్పారు. మంత్రి తుమ్మల అడిగిన జాతీయ రహదారుల పనులకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు.

# మే 16న కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం...

**సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 6( అక్షరంన్యూస్)

ఖానాపురం హవేలి : ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న స్థానిక సమస్యలు ముఖ్యంగా ఇళ్ల స్థలాల సమస్య, ఇందిరమ్మ ఇల్లు, ఆసరా పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇతర స్థానిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మే 16 వ తారీఖున లబ్ధిదారులతో ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం తెలిపారు. మంగళవారం సిపిఐ(ఎం)ఖానాపురం హవేలి మండల జనరల్ బాడీ సమావేశం వడ్డేపల్లి నరేంద్ర అధ్యక్షతన స్థానిక సత్తెనపల్లి రామకృష్ణ భవన్లో జరిగింది. ఈ సమావేశంలో విక్రమ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం కార్పొరేషన్లో అధికారులకు, ప్రజాప్రతినిధులకు సమన్వయ లోపంతో అనేక సమస్యలు దీర్ఘకాలికంగా తిష్ట వేశాయని అన్నారు. చాలామంది పేదలు ఉపాధి కోసం ఖమ్మం పట్టణంలో నివాసం ఉంటూ అద్దె ఇళ్లలో నివాసం ఉంటూ ఉపాధి దొరకక చాలిచాలని వేతనాలతో ఇంటి అద్దెలు చెల్లించలేక నానా అవస్థలు పడుతున్నారని వారందరికీ తక్షణమే ఖమ్మం పట్టణంలో ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని, అర్హులైన వితంతువులకు, వికలాంగులకు, వృద్ధులకు పెన్షన్లు మంజూరు చేయాలని అధికారులకు వ్యక్తిగత దరఖాస్తుల ద్వారా మే 16న విన్నవిస్తామని తెలిపారు. అలాగే ఖమ్మం పట్టణంలో ఉన్న అనేక సమస్యలు డ్రైనేజీ, రోడ్లు, వంతెనలు నిర్మించాలని అందుకోసం అవసరమైన నిధులు కేటాయించాలని కార్పొరేషన్ అధికారుల పై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. హవేలీ మండల కార్యదర్శి దొంగల తిరుపతరావు మాట్లాడుతూ ఖానాపురం హవేలీ




పరిధిలో స్మశాన వాటిక సమస్యలు, ఎన్ ఎస్ పీ కెనాల్ పై యుపిహెచ్ కాలనీ వద్ద టేకులపల్లి డబుల్ బెడ్రూమ్స్ వద్ద వంతెనలు, రోడ్ల సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మే 16న జరిగే కార్పొరేషన్ ముట్టడి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వ్యక్తిగత దరఖాస్తులు తీసుకుని ధర్నాకుహాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, డివిజన్ కమిటీ సభ్యులు పోతురాజు వెంకటి కత్తుల అమరావతి, గాలి వెంకటాద్రి, మండల కమిటీ సభ్యులు గాలి అంజయ్య, చారు ప్రసాద్, తాళ్లపూడి మంగమ్మ, సత్తెనపల్లి శ్రీను, తిప్పర్తి నరసింహారావు, జట్ల ఆనందరావు, గొర్రె ముచ్చు నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ధనియాకుల నాగేశ్వరరావు, మాచర్ల గోపాల్, వేదగిరి మురహరి, సత్యనారాయణ, వై వి నారాయణ రావు, పున్నారావు, సరస్వతి, విజయ, మురళి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## కబర్ స్తాన్ రెండో షాదీఖానా జూనియర్ ఉర్దూ మీడియం కాలేజీ కావాలని కోరిన ముస్లిం మైనార్టీ నాయకులు...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 6 /వైరా (అక్షరంన్యూస్)

ఖమ్మం అభివృద్ధి తోడుగా ఖమ్మం రోజురోజుకు పెరుగుతున్న జనాభా ముస్లిం మైనార్టీలకు కబరస్తాన్ మరియు రెండో షాది ఖానా మరియు ఖమ్మం జూనియర్ ఉర్దూ మీడియం కాలేజ్ కోరడం జరిగింది. చుట్టుపక్కల ప్రాంతాల్లోకి కావాలని గతంలో రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ను కలవడం జరిగింది ముస్లిం మైనార్టీలకు తోడుంటానని మీరు అభివృద్ధి కావాలని హామీ ఇవ్వడం జరిగింది మంత్రివర్గం సూచన వరకు ఈరోజు ఖమ్మం జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ని కలవడం జరిగింది వెంటనే హామీ భరోసా ఇచ్చారు.. ఖమ్మం సిటీ మైనార్టీ ప్రెసిడెంట్ ఎస్ కే అబ్బాస్ బేగ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ మహమ్మద్, సయ్యద్ ఫరీద్, ఖాదిరి, సయ్యద్ ఉమర్ బాయ్, షేక్ జానీ, పాల్గొన్నారు.

## వీరాపురం రామలక్ష్మణ్ రావుని పరామర్శించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని)





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 6 (అక్షరంన్యూస్)

సుజాత నగర్ గ్రామానికి చెందిన తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి,ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జ్ వీరాపురం రామలక్ష్మణ్ రావు నాన్న వెంకటేశ్వర్లు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారని తెలుసుకుని వారి నివాసంలో రామలక్ష్మణ్ రావు ని పరామర్శించి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సోసైటి చైర్మన్ మండే వీరహనుమంతురావు , సుజాత నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్ ,మాజీ వార్డు కౌన్సిలర్ రావి రాంబాబు చుంచుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పౌల్ తదితరులు ఉన్నారు.

## సందీప్ ను పరమర్శించిన.. సండ్ర వెంకటవీరయ్య



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 6/ తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన మాజీ ఆత్మ చైర్మన్ కేతినేని చలపతిరావు కుమారుడు సందీప్ ఇటీవల హైదరాబాదులో ప్రమాదానికి గురికాగ ఈ విషయాన్ని తెలుసుకొని సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య , ఖమ్మం జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తాళ్లూరి జీవన్ , సోమవారం కేతినేని చలపతి రావు ఇంటికి వెళ్లి సందీప్ ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, బి.ఆర్.ఎస్ పార్టీ జోనల్ ఛైర్మెన్ దిరిశాల దాసురావు , తెలగవరం మాజీ సర్పంచ్ మువ్వా మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఆస్తులు వెల్లడి

### అత్యంత ధనవంతుడిగా ముందున్న జస్టిస్ విశ్వనాథన్

న్యూఢిల్లీ,మే6 సుప్రీం కోర్టు న్యాయమూర్తులు తమ తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. ఈ మేరకు వెబ్‌సైట్‌లో తమ ఆస్తుల వివరా లను పొందుపరిచారు. రాజకీ యనాయకులు ముఖ్యంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు చేయలేని పనిని వారు చేసి ఆదర్శంగా నిలిచారు. ఏప్రిల్ 1న జరిగిన సుప్రీంకోర్టు జడ్జెస్ ఫుల్ కోర్టు మీటింగ్‌లో ఆస్తుల వివరాలు వెల్లడించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం మేరకు సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. సుప్రీం కోర్టులో మొత్తం 33 మంది న్యాయమూర్తులకు గాను 21 మంది జడ్జిలు తమ ఆస్తుల వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచారు. ఈ క్రమంలో న్యాయమూర్తుల్లో అత్యంత ధనిక న్యాయమూర్తి జస్టిస్ కె.వి విశ్వనాథన్ అని లెక్కలు చెబుతున్నాయి. ఆయన తన ఆస్తుల వివరాలను సుప్రీం కోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. ఇంతకీ జస్టిస్ కెవి విశ్వనాథన్ ఆస్తులు ఎంత.. అలాగే మిగిలిన జస్టిస్‌ల ఆస్తుల వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ కె వి విశ్వనాథన్ సూపర్ రిచ్ అని తేలింది.

# సాగునీటి ప్రాజెక్టుల మరమ్మత్తులకు నిధులు ఇవ్వాలని.. సీఎం రేవంత్ ను కోరిన మంత్రి తుమ్మల..





- సీతారామ ఎత్తిపోతల పథకానికి సవరించిన అంచనాలను మంజూరు చేయాలని విజ్ఞప్తి..
- ఎన్ ఎస్ పి కాలువల మరమ్మత్తులుత్వరగా పూర్తి చేయించాలి..
- పెద్దవాగు, వెంగళరాయసాగర్ ప్రాజెక్టుల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని సీఎంకు వినతి..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే6 (అక్షరంన్యూస్)

గత సెప్టెంబర్ మాసంలో కురిసిన అకాల వర్షాల కారణంగా పోటెత్తిన వరదలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దెబ్బతిన్న మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులకు నిధులు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ మేరకు వినతి పత్రాలు అందజేశారు. గత సెప్టెంబర్ మాసంలో కురిసిన అకాల వర్షాల కారణంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎన్ఎస్పిఎల్ కాలువలు పలుచోట్ల గండిపడి దెబ్బ తిన్నాయని వాటిని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేయించాలని విజ్ఞప్తి చేశారు. రానున్న నెల రోజుల్లో వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు సాగునీరు అందించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యగా వీటిని మరమ్మత్తులు చేయించాలని కోరారు. అదేవిధంగా అశ్వరావుపేట మండలంలో అకాల వర్షాలు కురిసిన కారణంగా పోటెత్తిన వరదలతో పెద్దవాగు ప్రాజెక్టు గేటు కొట్టుకుపోవడంతో పాటు బండ్ తెగిందని, దీని తాత్కాలిక మరమ్మత్తుల కోసం వెంటనే మూడు కోట్ల 50 లక్షలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పెద్ద వాగు ప్రాజెక్టు శాశ్వత మరమ్మత్తులకు 90 కోట్లు రూపాయల నిధులు కావాల్సి ఉంటుందని అధికారులు అంచనా వేశారని ముఖ్యమంత్రి కి వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణలో ని ఖమ్మం జిల్లాలో 2600 ఎకరాలు సాగు అవుతుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 12వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. ఈ రేషియో ప్రకారంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి పెద్ద వాగు ప్రాజెక్టు శాశ్వత మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయించాలని కోరారు. అలాగే చంద్రుగొండ మండలం సీతా గ్రామంలోని వెంగళరాయసాగర్ ప్రాజెక్టు కూడా అకాల వర్షాల వల్ల దెబ్బతిందని దీని మరమ్మత్తుల కోసం కూడా నిధులు ఇవ్వాలని కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి నది జలాలు అందించేటువంటి సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాలను మంజూరు చేయాలని కోరారు.

తెలంగాణ ప్రభుత్వం సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (%ూ=ూశ్రూ%)ని చేపట్టిందని గతంలో ఇచ్చిన అంచనాల ప్రకారం పనులకు ఆమోదం తెలిపిందని, రివైజుడు అంచనాల ప్రకారం అనుమతులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కోసం మొత్తం సవరించిన అంచనాలు పరిపాలనా ఆమోదం కోసం ఆర్థిక శాఖ వద్ద పరిశీలనలో ఉందని పేర్కొన్నారు. తక్షణమే రివైజ్డ్ ఎస్టిమేట్ పనులకు అనుమతులు ఇవ్వాలని కోరారు. పరిపాలన పరమైన అనుమతులతో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవచ్చన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి సాగునీరు ఇచ్చేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి తుమ్మల కోరారు. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే గోదావరి- కృష్ణా జలాలు పరవళ్ళు తొక్కనున్నాయి. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాద్ జిల్లాలో సైతం గోదావరి జలాలు పరుగులు పెడుతాయన్నారు.

సీతారామ ఎత్తిపోతలు, సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుల నిర్మాణాలతో తన కల సాకారం దిశగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అడుగులు వేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే ఈ ప్రాజెక్టుల పూర్తి చేయడం కోసం మంత్రి తుమ్మల తనదైన శైలిలో పావులు కదుపుతున్నారు. బీడు భూములను సస్యశ్యామలం చేసి 10 లక్షల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందించడమే సంకల్పంగా ముందుకు సాగుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వరప్రదాయనిగా సీతమ్మసాగర్ సీతారామ ప్రాజెక్టులు నిలవనున్నాయి. ప్రాజెక్టులపై టీఏసీ కీలక అనుమతులపై సమావేశం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వా పురం మండలంలో గోదావరిపై సీతమ్మ సాగర్ బ్యారేజీ, బ్యారేజీ వెనుక జలాల ఆధారంగా ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి జిల్లాలకు సాగు, తాగునీరు అందించేందుకు సీతారామ ఎత్తి పోతల పథకాల ప్రాజెక్టులకు టిఏసి అనుమతులు ఇచ్చారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టులకు సంబంధించి ఇతర అనుమతులు లభించాయి.

### ఖమ్మం గుమ్మంలో సీతారామం....

ఖమ్మం గుమ్మంలో సీతారామ ప్రాజెక్టు పరవళ్ళు తొక్కించడం మంత్రి తుమ్మల రాజకీయ కల. ఆయన కల సాకారం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం శరవేగంగా ముందుకు సాగుతుంది. సీతారామ ప్రాజెక్టు తన దశాబ్దాల రాజకీయ జీవితానికి మైలురాయిగా తుమ్మల పేర్కొంటున్నారు. ఈ ప్రాజెక్టు లు పూర్తయితే గోదావరి కృష్ణాజిల్లాలు పరవళ్ళు తొక్కనున్నాయి. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాద్ జిల్లాలో సైతం గోదావరి జలాలు పరుగులు పెట్టనున్నాయి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో గోదావరిపై సీతమ్మ సాగర్ బ్యారేజీ, బ్యారేజీ వెనుక జలాల ఆధారంగా ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి జిల్లాలకు సాగు, తాగునీరు అందించేందుకు సీతారామ ఎత్తి పోతల పథకాల ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. ఏన్కూర్ లింకు కెనాల్, సత్తుపల్లి లింకు కెనాల్ ద్వారా లక్షలాది ఎకరాలు సాగు నీరు పుష్కలంగా అందనుంది.

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నేత మధుసూధన్ రావు

- వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్
- సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం.
- 11న లాలాపురంలో సంక్రాంతి మధుసూదన్ రావు స్థూపం ఆవిష్కరణ.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 6 వైరా ( అక్షరంన్యూస్)

సిపిఐ(ఎం) పార్టీ నిర్మాణమే దిక్సూచిగాపీడిత ప్రజల కోసం జీవితాంతం పోరాడిన నిబద్ధత కలిగిన ఆదర్శ కమ్యూనిస్ట్ నేత కామ్రేడ్ సంక్రాంతి మధుసూదనరావు పోరుబాటలో పయనిద్దామని వ్యవసాయ కార్మిక సంఘం

అఖిల భారత కార్యదర్శి బి. వెంకట్ పిలుపు ఇచ్చారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు, కొణిజర్ల మండలం, వైరా ప్రాంతం కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు సంస్మరణ సభ స్థానిక బోడేపూడి భవనంలో చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంక్రాంతి మధుసూదన్ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో బి.వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగం సాయుధ పోరాటంలో అమరుడైన తన బాబాయి సంక్రాంతి రామచంద్రయ్య స్ఫూర్తితో చిన్నతనంలోనే కమ్యూనిస్టు ఉద్యమంలోకి ఆకర్షితులై క్రమశిక్షణ కలిగిన కమ్యూనిస్టు నాయకుడిగా సంక్రాంతి మధుసూదన్ రావు ఎదిగారని అన్నారు. అధ్యయనం - ఆచరణే గీటురాయిగా ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన సైద్ధాంతిక విభేదాలను సమర్ధవంతంగా ఎదుర్కొని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీని నిర్మించడంలో ప్రముఖ పాత్ర పోషించిన మహనీయులలో కామ్రేడ్ సంక్రాంతి మధుసూదనరావు ఒకరని తెలిపారు. ఒక్కడిగానే నిలబడి కొణిజర్ల మండలం, వైరా ప్రాంతంలో సిపిఎం పార్టీని నిర్మించి నిలబెట్టారని అన్నారు. సిపిఐ(ఎం) పార్టీని విచ్చిన్నం చేయడానికి శత్రువులు చేసిన కుట్రలను భగ్నం చేసి, రాజకీయ దాడులు, కోర్టు కేసులు ధైర్యంగా ఎదుర్కొని పార్టిని నిలబెట్టడానికి, బలోపేతం చేసేందుకు జీవితాంతం కృషి చేసిన ఆదర్శ నేత కామ్రేడ్ సంక్రాంతి మధుసూదనరావు ఆశయాలు సాధనకు కృషి చేయడమే అయనకు అర్పించే నిజమైన నివాళులు అన్నారు. అనంతరం పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ బోడేపూడి వెంకటేశ్వరరావు మార్గదర్శకత్వంలో సంక్రాంతి మధుసూదన్ రావు వెట్టి చాకిరీ, కుల వివక్షతకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలకు నాయకత్వం వహించి దళితులు, పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. పార్టీని దెబ్బతీయడం కోసం పాలకవర్గాలు, రాజకీయ పక్షాలు చేసిన కుట్రలను భగ్నం చేస్తూ పేదల పక్షాన నిలబడ్డారని అన్నారు. మే 11వ తేదీ ఉదయం 9 గంటలకు వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో జరిగే సంక్రాంతి మధుసూదన్ రావు స్థూపం ఆవిష్కరణ, సంస్మరణ సభకు సిపిఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, యం. సాయిబాబా, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పాల్గొంటారని తెలిపారు. పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, అబిమానులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్థూపం ఆవిష్కరణ, సంస్మరణ సభను విజయవంతం చేయాలని కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ మధుసూదన్ రావు రైతు కుటుంబంలో పుట్టినా కూలీ పోరాటాలకు నాయకత్వం వహించి కూలీల రేట్లు పెంచారని, భూ పోరాటాలకు నాయకత్వం వహించి వందలాది ఎకరాల భూమిని పంపిణీ చేశారని, దళితులు, పేద ప్రజలు, కార్మికులు, కర్షకుల పక్షాన జరిగిన అనేక ఉద్యమాలు, పోరాటాలకు నాయకత్వం వహించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సిపిఎం పార్టీ విస్తరణకు ఎనలేని కృషిచేసిన పేద ప్రజల పక్షపాతి కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు అనేక నిర్బంధాలు, దాడులు, రాజకీయ ఘర్షణలను తట్టుకొని నిలబడి పార్టీ విస్తరణకు నిరంతరం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, డివిజన్ కమిటీ సభ్యురాలు మచ్చా మణి, ఎస్ ఆర్ ఠాగూర్ విద్యా సంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, పార్టీ నాయకులు బొంతు సమత, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, షేక్ నాగుల్ పాషా, రాచబంటి బత్తిరన్న, కామినేని రవి, తోట కృష్ణవేణి, సంక్రాంతి పురుషోత్తమరావు, బెజవాడ వీరభద్రం, కంసాని మల్లికాంబ, యనమద్ది రామకృష్ణ, ఓర్పు సీతారాములు, పాపగంటి రాంబాబు, మల్లెంపాటి ప్రసాదరావు, మల్లెంపాటి రామారావు, దామ వెంకటేశ్వరరావు, మచ్చా కృష్ణమూర్తి, పారుపల్లి శ్రీనాథ్ బాబు, ఎస్.డి పాషా, మాడపాటి రామారావు, అమరనేని కృష్ణ, చావా కళావతి, తాటి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



## విశ్వభారతి ఉపాధ్యాయులను అభినందించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజు ఠాకూర్







**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎస్ఎస్సి 2025 ఫలితాల్లో విశ్వ భారతి, నవోదయ ,సెయింట్ జోసెఫ్ విద్యాసంస్థలు రామగుండం గోదావరిఖని ప్రాంతం లోనే అత్యధిక ఫలితాలు ఎం జశ్వంత్ 582, వి చరణ్ 564, ఇ రాజకుమార్ 559, టి కావ్యా 558, జేఎల్ వర్ధన్ 556, బి నాగధీరాజ్ 552,.. సాధించి ప్రభంజనం సృష్టించిన సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ టాగూర్ ఒక ప్రత్యేక కార్యక్రమంలో విశ్వభారతి విద్యాసంస్థల ఉపాధ్యాయులను ,విద్యార్థులను , తల్లిదండ్రులను అభినందించారు.అత్యధిక ఫలితాలు రాష్ట్రస్థాయి ఫలితాలు రావడంతో పాటుగా 100% ఉత్తీర్ణత సాధించడం మరొక గొప్ప విషయం అని అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ బందారపు యాదగిరిగౌడ్ ,హెడ్మాస్టర్ నోయల్ జోసెఫ్ ,హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్ ని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తక్కువ ఫీజులతో ఎక్కువ విద్యా బోధన చేస్తూ ఇక్కడి ప్రాంత టీచర్స్ పదవ తరగతి ఫలితాలలో ఈ రామగుండం ప్రాంతాన్ని రాష్ట్రస్థాయిలో ముందంజలో ఉంచుతున్నారని,తమ ప్రతిభా పాటవాలను చాటుకుంటున్నారని అన్నారు.ఇక్కడి ఉపాధ్యాయుల పాఠశాలల సేవలను తల్లిదండ్రులు ఈ ప్రాంత మేధావులు గుర్తించాలని వారికి సరైన గుర్తింపుని ఇవ్వాలని అన్నారు.

## దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని ఎన్టీపీసీ లేబర్ గేటు వద్ద పోస్టర్ ఆవిష్కరణ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 6 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

కార్మికుల హక్కుల కోసం దేశ వ్యాప్త అన్ని కార్మిక సంఘాల పిలుపులో భాగంగా మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికులు పాల్గోని, విజయవంతం చేయాలని కోరుతూ సీఐటీయూ అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్టిపిసి ఫ్లాంట్ గేట్ 2 వద్ద సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.అనంతరం యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలని, కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు అమలు చేయాలని, గత అగ్రిమెంట్ ప్రకారం ఎన్టిపిసి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు ప్రమోషన్ పాలసీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మే 20న జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని, విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.యూనియన్ నాయకులు ఏం రామాచారి, దండ రాఘవరెడ్డి, టి మల్లయ్య, కే శ్రీనివాస్, బి ప్రభాకర్, బి వెంకటేష్, బి అజయ్, పోచం, రహమత్ అలీ, రామ్ రెడ్డి, మోహన్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజులలో పాత ప్రభుత్వ ఆసుపత్రి భవనం కూల్చివేత పనులు పూర్తి చేయాలి

**..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి మే-06 అక్షరం న్యూస్**



పెద్దపల్లి పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు వారం రోజులలో పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు పరిశీలించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపల్లి లోని ప్రభుత్వ పాత ఆసుపత్రి భవన కూల్చివేత పనులు వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాత ఆసుపత్రి స్థానంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఐ రత్న మనోహర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి టీవీ పరీక్షలు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 6/ తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి సై టీబి పరీక్షలు వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. నిత్యం క్షయ వ్యాధిగ్రస్తుల మధ్య విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎవరికైనా టీబి వ్యాధి ఉన్నది లేనిది నిర్ధారణ కోసం ఈ యొక్క పరీక్షను నిర్వహించారు. ప్రజలు కూడా తమ కుటుంబ సభ్యులలో ఎవరికైనా క్షయ వ్యాధి ఉన్నట్లయితే ఆ కుటుంబ సభ్యులకు కూడా వ్యాధి సోకకుండా ముందుగానే ఈ యొక్క పరీక్షను చేయించుకున్నట్లయితే వ్యాధి నీ నిర్ధారించి వెంటనే చికిత్స ప్రారంభించినట్లయితే సులభవంతంగా వ్యాధిని నివారణ చేసుకోవచ్చు కావున క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్న కుటుంబ సభ్యులు అందరూ స్వచ్ఛందంగా తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వచ్చి యొక్క పరీక్షలు చేయించుకోవలసినదిగా వైద్యాధికారి తెలిపారు

. అదేవిధంగా జరిగిన ఆశా కార్యకర్త సమావేశంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగినది మరియు వివాహ వయసు బాలురకు 25 సంవత్సరాలు, బాలికలకు 21 సంవత్సరం నిండిన తర్వాతనే వివాహం జరిపించవలసినదిగా తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగినది. చిన్న వయసులో అమ్మాయిలకు వివాహం జరగటం వల్ల వారిలో శారీరక ఎదుగుదల ఉండదని , అబార్షణలు జరుగుతాయని, పుట్టే బిడ్డలు ఆరోగ్యంగా ఉండరు అని, భార్యాభర్తల మధ్య సరియైన అవగాహన లోపిస్తుందని మరియు చిన్నతనంలో పెళ్లి చేసుకోవడం వల్ల ఆర్థికంగా స్థిరపడకపోవడం వల్ల అనేక సమస్యలకు లోను కావలసి వస్తుందని తెలియజేస్తూ యువతి యువకులకు నిర్దేశిత వయసు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు జరిపించాలని ఆశా కార్యకర్తల సమావేశంలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భాస్కర్, హెల్త్ సూపర్వైజర్స్ పెద్ద పుల్లయ్య, భద్రమ్మ ,ఝాన్సీ లక్ష్మి టీబి సూపర్వైజర్స్ సురేష్ సంజీవ్ కుమార్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం విడిచిపోవాలి

### అక్రమంగా ఉన్న పాకిస్తాన్, జాతీయులపై కార్డన్ సెర్చ్ నిర్వహించాలి

**పెద్దపల్లి టౌన్ మే 06 అక్షరం న్యూస్**



భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం నుండి వెళ్ళిపోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ కి మరియు పెద్దపల్లి రెవెన్యూ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది బిజెపి పట్టణ అధ్యక్షులు పేంజర్ల రాకేష్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడుతూ గత నెలలో కాశ్మీర్లోని పాహల్గామ్ లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత దేశ ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్నిరకాల వీసాలను రద్దు చేసింది మరియు వారిని భారతదేశం నుండి వెళ్ళిపోవాలని కోరింది ఈ నిర్ణయం 2025 ఏప్రిల్ 27 నుండి అమలులోకి వచ్చింది పర్యాటక వీసా వ్యాపార వీసా మరియు ఇతర అన్ని రకాల వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది ఈ విసాలతో ఉన్న వారందరినీ వెళ్ళిపోవాలని హెచ్చరించడం జరిగింది భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసినది కావున భారతదేశం నుండి వెళ్ళిపోవలసి ఉంటుందని ఒకవేళ మన తెలంగాణ ప్రాంత వ్యాప్తంగా అలాగే మన పెద్దపల్లి ప్రాంతంలో ఎవరైనా పాకిస్థాన్ పౌరులు అనధికారికంగా ఉంటే వారిని వెంటనే పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ మండల రెవెన్యూ అధికారి పోలీస్ వారు గుర్తించి వారిపై చట్టరీత్య చర్యలు తీలుకోవాలని పెద్దపల్లి అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ కోరడం జరుగుతుంది ఈ దేశం తిండి తిని ఈ దేశపు గాలి పీలిచి పాకిస్తాన్ జిందాబాద్ అనేవారు కూడా పాకిస్తాన్ కి వెళ్ళిపోవాలని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు సీనియర్ నాయకులు పోల్సాని సంపత్ రావు జిల్లా కౌన్సిల్ మెంబర్స్ కావేటి రాజగోపాల్ మేకల శ్రీనివాస్ ఈర్ల శంకర్ వొళ్లే తిరుపతి ఉప్పు కిరణ్ గుడ్ల సతీష్ పడాల శ్రీధర్ మామిడి ఉమేష్ బొడ్డుపల్లి కుమార్ గాండ్ల రాజేశం వేణు కుక్క అంజి శివ సాయి తిరుపతి మహేష్ కుమార్ సురేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు 7 తారీఖు నుండి జరిగే ఆర్టీసీలో సమ్మె తాత్కాలిక వాయిదా

### ఏఐటీయూసీ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 6 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏడవ తారీఖు నుండి జరుపతలపెట్టిన ఆర్టీసీ కార్మికుల సమ్మెతాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ స్పష్టం చేశారు కడారి సునీల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్టీసీ జేఏసి నాయకులతో గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు జరిపిన చర్చలు సఫలం కావడం వల్ల ఆర్టీసీ కార్మికులుఎదుర్కొంటున్న సమస్యల అవగాహనకు ముగ్గురు ఐఏఎస్ అధికారులతో త్రిసభ్య కమిటీ ఐఏఎస్ త్రిసభ్య కమిటీలో 1. నవీన్ మిత్తల్ 2.లోకేష్ కుమార్ 3. కృష్ణ భాస్కర్ లతో 3 సభ్య కమిటీ ఏర్పాటు చేసి వారంలోగా నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం జీవో జారీ చేసింది అని అన్నారు.ఆర్టీసీ కార్మికుల ఉద్యోగ భద్రత,ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం,ఆర్టీసీ కార్మికుల వేతన సవరణ,ఆర్టీసీ కార్మికుల కారుణ్య నియామకాలు ప్రభుత్వమే విద్యుత్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇచ్చేలా చర్యలు ఆర్టీసీ పరిరక్షణ తదితర సమస్యల పట్ల ఒక నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి వారంలో ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిన దరిమిలా రేపు ఏడవ తారీకు నుండి ఆర్టీసీలో జరుప తలపెట్టిన సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు కడారి సునీల్ స్పష్టం చేశారు.

## ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్‌పై అవగాహన కల్పించాలి

**.... జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని**

**యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన డి.ఆర్.డి.ఓ**

**పెద్దపల్లి, ప్రతినిధి మే 06 అక్షరం న్యూస్**



ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ పై అవగాహన కల్పించాలని లిజిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందినిలి అన్నారు.మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ పై లిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జడ్పీ సీఈఓ నరేందర్ లతోలి కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని మాట్లాడుతూ,లి అక్టోబర్ 31, 2023 నాటికి జారీ చేసిన సదరం సర్టిఫికెట్లకు యూ.డి.ఐ.డి కార్డు నెంబర్ జనరేట్ చేసి దివ్యాంగులకు పంపిణీ చేశామని అన్నారు. దివ్యాంగులకు ఎవరికైనా యూ.డి.ఐ.డి నెంబర్ లేని పక్షంలో ఆధార్ నెంబర్ లేదా మొబైల్ నెంబర్ ద్వారా యూ.డి.ఐ.డి పోర్టల్ నందు తెలుసుకోవచ్చని తెలిపారు. నవంబర్ 1, 2023 కంటే ముందు సదరం సర్టిఫికెట్ ఉండి, యూ.డి.ఐ.డి కార్డు లేని దివ్యాంగులు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదిస్తే జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులకు యు డి ఐ డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందని అన్నారు.గుడ్డి వారు, లో విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరెట్ చేయాలని అన్నారు.యు డి ఐ డి కార్డుల జారీ, వాటి వినియోగం పట్ల దివ్యాంగులకు ఉన్న వివిధ సందేహాలను అధికారులు నివృత్తి చేశారుఈ సమావేశంలో ఎంపీడీవోలు, భవిత సెంటర్ నిర్వాహకులు, దివ్యాంగులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి సీ.ఎన్.జి పనులు
# వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తాం
### కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సత్వరమే అందుబాటులోకి తీసుకొని రావాలి
### మంథని ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి మే 06 అక్షరం న్యూస్**



వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి సి.ఎన్.జి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు. మంగళవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలం లోని వేం పాడు గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి పనులు, పుట్ట పాక గ్రామం, మంథని వ్యవసాయ మార్కెట్ యార్డ్, ఏక్లాస్ పూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, మంథని పట్టణం పాత పాల కేంద్రంలో కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి వరంగల్ - మంచిర్యాల జాతీయ రహదారి కి సంబంధించి జరుగుతున్న సీ.ఎన్.జి పనులను వేగవంతం చేయాలని, 3 రోజుల వ్యవధి లోగా ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. యాసంగి పంట సీజన్ లో రైతులు పండించిన నాణ్యమైన ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలు రాగానే కొనుగోలు చేస్తున్నామని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాటు చేశామని అన్నారు.మంథని పట్టణ ప్రాంతంలో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ అందించేందుకు వీలుగా ఏర్పాటు చేస్తున్న ట్రైనింగ్ సెంటర్ 3 రోజులలో పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. అనంతరం రామగిరి మండలంలోని ఆదివారం పేట గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి సీ.ఎన్.జి పనులను కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీ మాల, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని తహసిల్దార్ కుమారస్వామి,రామగిరి తహసిల్దార్ సుమన్, ఏడిఎం అంజని, ప్యాక్స్ సీఈఓ అశోక్, ఏపిఎం పద్మ, ఏఈ మౌనిక, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

### ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి మే-06 అక్షరం న్యూస్**

పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ సమ్మర్ సీజన్ పూర్తయ్యే లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగ అభ్యర్థుల మెరిట్ జాబితా విడుదల

### .... 7వ తేదీలోగా అభ్యంతరాలు స్వీకరణ
### .... జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి

**పెద్దపల్లి టౌన్ మే 06 అక్షరం న్యూస్**



జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం, పెద్దపల్లి జిల్లాలో ఎన్ హెచ్ఎం క్రింద వివిధ ఆసుపత్రులలో పనిచేయుటకు గాను గైనకాలజిస్ట్ - 01, అనస్థటిస్ట్ -01. సైక్రియాటిస్ట్-01, స్టాఫ్ నర్స్ లు -14. ఉద్యోగ ప్రకటనకు సంబందించిన జనరల్ మెరిట్ జాబితాను తేది. 06.05.2025 రోజున జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం, పెద్దపల్లి నందు నోటిస్ బోర్డుపై ప్రదర్శించడం జరుగుతుంది మరియు జిల్లా వెబ్ సైట్ %www.peddapalli.telangana.gov.in% లో అందుబాటులో ఉంటుంది. జాబితాలో సంబందిత సర్టిఫికేట్స్ ఇవ్వని వారు మరియు అభ్యంతరాలు ఉన్న వారు సంబంధిత డాక్యుమెంట్ లు సమర్పించి తేది. 07.05.2025, సమయం 05.00 గంటల లోపు పరిష్కరించుకోగలరని ఆ తదుపరి జాబితాలో ఎలాంటి సవరణలు చేయబడవని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అన్న ప్రసన్నకుమారి ఒక ప్రకటనలో తెలిపారు

# సింగరేణి యాజమాన్యం కు సమ్మె నోటీసును అందజేసిన గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 న దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని దేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు సింగరేణి లో కూడా ఒక రోజు టోకెన్ సమ్మె ను చేసేందుకు డిమాండ్ల తో కూడిన సమ్మె నోటీసు ను మంగళవారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో సింగరేణి జనరల్ మేనేజర్ (పర్సనల్, పి.ఎం.%డ%ఐ.ఆర్) కవితా నాయుడు కు గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులతో కలిసి అందజేయడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు కలిసి మే 20 న దేశవ్యాప్త సమ్మె కు పిలుపు నిచ్చాయని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా సింగరేణి లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని జోడిస్తూ యాజమాన్యం కు సమ్మె నోటీసు ను అందజేయడం జరిగిందని, సింగరేణి లో పని చేస్తున్న కార్మిక వర్గం మే 20 న జరిగే ఒక రోజు టోకెన్ సమ్మె ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. యాజమాన్యం కు ఇచ్చిన సమ్మె నోటీసు లో పలు డిమాండ్ లను పెట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, 1931 లో నిజాం ప్రభుత్వం చేసిన ఒప్పందం మేరకు గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉన్న బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి కేటాయించాలని, సింగరేణి లో ప్రతిపాదిత బొగ్గు బ్లాక్ ల వేలాన్ని రద్దు చేసి సింగరేణి కి కేటాయించాలని, సింగరేణి లో ఏ పద్దతి లో నైనా ఎలాంటి పరిస్థితుల్లో కూడా ప్రైవేటీకరణ చేయరాదని, ఫిబ్రవరి 7, 2003 ఒప్పందం ప్రకారం గనులను సింగరేణి యాజమాన్యం నిర్వహించాలని, సింగరేణి లో కార్మికుల కు సొంత ఇంటి పథకం అమలు చేయాలని, అలవెన్సుల పై ఆదాయపు పన్ను ను కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి చెల్లించాలని, అసంఘటిత రంగ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, స్కీం కార్మికుల కు జాతీయ కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికుల తో సహా అన్ని వర్గాల కార్మికుల కు 9000/- వేల రూపాయలు కనీస పెన్షన్ అమలు చేసి సామాజిక భద్రత కల్పించాలని , బోనస్, గ్రాట్యుటీ పరిమితులను తొలగించి పెంచాలని, సింగరేణి లో కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరణ చేయాలని తదితర సమస్యలపై సమ్మె నోటీసు ను అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కనుక ఈ నెల 20 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను సింగరేణి లో కార్మిక వర్గం జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కే.సారయ్య, కందికట్ల వీరభద్రం, ముస్కె సమ్మయ్య, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, నాయకులు రమణమూర్తి, మల్లికార్జున్, వీరస్వామి పాల్గొన్నారు.

# మే 20 దేశవ్యాప్త సమ్మె చేయాలని పెట్రోల్ బంకుల యజమాన్యాలకు సిఐటియు సమ్మె నోటీసులులి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ న%శ్రీ**





కనీస వేతనాలను 26 వేలకు పెంచాలని, అసంఘటిత రంగ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ వంటి సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి పాత చట్టాలనే కొనసాగించాలని, కనీస పెన్షన్ 9000 గా ఉండాలని తదితర డిమాండ్ల సాధన కోసం 2025 మే 20న జరిగే దేశవ్యాప్త జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని మంగళవారం రామగుండం పారిశ్రామిక ప్రాంతం, కుందనపల్లి లోని అన్ని హెచ్పీసీఎల్, బిపిసిఎల్, ఐఓసీఎల్ పెట్రోల్ బంకులలో యజమానులకు సమ్మె నోటీసు లు దారి చేశారు. అంతేకాకుండా పెట్రోల్ బంకులలో పనిచేస్తున్న కార్మికులందరికీ కరపత్రాలు పంచి మే 20న జరిగే సమ్మెలో అందరూ పాల్గొనాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి కోశాధికారి ఎం రామాచారి ఎన్ టి పి సి రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గిట్ల లక్ష్మారెడ్డి పాల్గొని సమ్మె నోటీసులు ఇచ్చారు.

# ఆర్ఎఫ్సిఎల్ కార్మిక సంఘ్ కు ఆర్ఎఫ్సిఎల్ యాజమాన్యానికి మధ్య అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) సమక్షంలో ఒప్పందం

### అదనపు పనికి ఓవర్ టైం చెల్లించడానికి, ఉద్యోగులందరికీ క్రమ పద్ధతిలో వారాంతపు సెలవు ఇచ్చేందుకు అంగీకారం.

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి మే 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ఫ్యాక్టరీలో పని చేస్తున్న కార్మికులకు ఇకనుంచి అదనపు గంటలు, రోస్టర్ పద్ధతిన విధులు కేటాయింపు అమలు చేయడానికి యాజమాన్యం ఎట్టకేలకు సెంట్రల్ లేబర్ కమిషనర్ వద్ద అంగీకరించింది. ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్ఎస్సీఎల్ యాజమాన్యానికి ఉద్యోగుల అనేక సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ యాజమాన్యం నుండి సరియైన స్పందన రాకపోవడంతో,అసిస్టెంట్ లేబర్ కమిషనర్(సెంట్రల్), మంచిర్యాల రామగుండం సమక్షంలో వివాదం లేవనెత్తారు. గత రెండు మూడు నెలలుగా ఏసిఎల్ చొరువతో అనేక పర్యాయాలు సుదీర్ఘ చర్చల అనంతరం తేదీ 05.05.2025 సోమవారం నాడు యూనియన్ మరియు ఆర్ ఎస్ సి ఎల్ యాజమాన్యం మధ్యన పారిశ్రామిక వివాదాల చట్టం సెక్షన్-12(3) కింద త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంలో భాగంగా 1948, ఫ్యాక్టరీల చట్టం లోని సెక్షన్ 59 ప్రకారం ఉద్యోగులు అదనంగా పనిచేసిన కాలానికి ఓవర్ టైం చెల్లించడానికి అంగీకరించింది. యాజమాన్యం ఇష్టానుసారంగా ఉద్యోగులను డ్యూటీలు చేయించుకునే విధానానికి స్వస్తి పలికి షిఫ్ట్ రోస్టర్ క్రమ పద్ధతిలో వారాంతపు సెలవులను 1948, ఫ్యాక్టరీస్ యాక్ట్ సెక్షన్ 52 ప్రకారం ఏడవ రోజు సెలవు వచ్చేలాగా ఇవ్వడానికి అంగీకరించింది. ఈ చర్చల సందర్భంగా యాజమాన్యం కంపెనీలో యాజమాన్యం మరియు యూనియన్ ప్రతినిధులతో వర్క్స్ కమిటీ మరియు సేఫ్టీ కమిటీలను వేయటానికి అంగీకరించి, అమలు పరిచింది. అంతేకాకుండా కార్మిక సంఘ్ నాయకులు లేవనెత్తిన ఉద్యోగుల సమస్యలపై ద్వైపాక్షిక చర్చల ద్వారా యజమాన్యం పరిష్కరించుకోవడానికి అంగీకరించింది. కార్మిక సంఘం లేవనెత్తిన సమస్యలను యాజమాన్యాన్ని ఒప్పించి సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిపి, ఒప్పందం చేయించినందుకు యూనియన్ నాయకులు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) మమ్మద్ యూసఫ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశ చర్చలలో ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మిక సంఘం తరఫున అధ్యక్షులు శ్రీ శివ్ ప్రకాష్ ప్రజాపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ బిక్షపతి, ప్రధాన కార్యదర్శి అభిషేక్ సింగ్, కోశాధికారి అనిర్బన్ చక్రబర్తి, ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం తరఫున మేనేజర్ (హెచ్ ఆర్) శ్రీ మయూక్ ధావన్, అసిస్టెంట్ మేనేజర్ హెచ్ ఆర్ శ్రీ అజయ్ కుమార్, రమేష్ గారలు పాల్గొన్నారు.

# భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ గా మల్లెల నరసింహారావు..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 6 (అక్షరంన్యూస్)**

అశ్వారావుపేట' అన్నపురెడ్డిపల్లి మండల శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ గా నియమించబడిన మల్లెల నరసింహారావు కి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి , టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు , అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ .







# ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీ అడ్డుకోవాలి

**స్వతంత్ర నియంత్రణ సంస్థల ఏర్పాటు అవసరం.**

**ప్రభుత్వ పాఠశాలల నాణ్యతను ప్రచారం చేయాలి.**

**సుల్తానాబాద్, అక్షరం ప్రతినిధి. మే 6.**
**(మహమ్మద్ యూసుఫ్ అలీ )**

తెలుగు రాష్ట్రాల్లో గత రెండు దశాబ్దాలలో ప్రైవేట్ విద్యా సంస్థల సంఖ్య విపరీతంగా పెరిగింది. పాఠశాలల నుండి ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల వరకు, ప్రైవేట్ సంస్థలు విద్యా రంగంలో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఈ సంస్థలు గ్రామీణ ప్రాంతాల నుండి నగరాల వరకు విస్తరించాయి. అయితే, వీటి లాభాపేక్ష,వాణిజ్య ధోరణి వల్ల పేద మధ్యతరగతి కుటుంబాలకు విద్య భారంగా మారింది. పేద విద్యార్థులు తక్కువ ఫీజుల బడులలో చదువుకుంటే, అక్కడ సౌకర్యాలు బోధనా నాణ్యత తక్కువగా ఉంటాయనే భావన పెద ప్రజల్లో బలంగా నాటుకునేలా చేయడం తో పిల్లల విద్య కోసం ఎంత కష్టమైన భరించి ఉన్నత చదువులు చదివించాలని అమాయక తల్లి దండ్రులు ఈ ప్రైవేట్ విద్యా సంస్థలను నమ్ముకుని లక్షల్లో ఫీజులు చెల్లిస్తున్నారు. ఈ సంస్థలు ఆధునిక సౌకర్యాలు, ఇంగ్లీష్ మాధ్యమం, ఉన్నత విద్యా ప్రమాణాలను అందిస్తామని చెప్పుకుంటాయి. విపరీతమైన ఫీజులను వసూలు చేస్తాయి. పైగా అనేక ప్రైవేట్ సంస్థలు పేద విద్యార్థులకు ప్రవేశ అవకాశాలను నిరాకరిస్తాయి. ఆర్థిక స్థితి, కులం, లేదా నేపథ్యం ఆధారంగా వివక్ష చూపడం ఇక్కడ సర్వసాధారణం. సంపన్న వర్గాల విద్యార్థులకు మాత్రమే గుణాత్మక విద్య అందేలా ప్రణాళికలు తయారు చేస్తారు. సెక్షన్' ల వారీగా విద్యార్థులను విడదీసి , ఎవరు ఎక్కువ తెలివైన వారో, ఎవరు చదువులో చురుగ్గా ఉన్నారో వారికీ ప్రత్యేక క్లాసులు అంటూ ఫీజులు గుంజుతారు. అక్రమ రీతిలో డొనేషన్లు, అదనపు ఫీజులు వసూలు చేయడం మామూలు విషయంగా మారింది. లక్షల్లో విద్యార్థులు ఉంటే అందులోంచి మంచి మార్కులు సాధించిన కేవల 10 నుంచి 20 విద్యార్థుల ఫోటో ల తో తమ సంస్థల్లో అత్యాదిక మార్కులు సాధించిన విద్యార్తులంటూ ప్రచారం చేసుకుని, అమాయక తల్లి దండ్రులను ఆకర్షించే ప్రణాళిక రూపొందించుకుంటారు. అదే విధంగా ఊరూరా ప్రచారం నిర్వహిస్తారు. ప్రైవేట్ సంస్థలలో పోటీతత్వం అధికంగా ఉంటుంది.



ర్యాంకులు, గ్రేడ్‌లు, పరీక్షలపై దృష్టి పెట్టడం వల్ల విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటారు. వీరు పెట్టె మానసిక క్షోబ తట్టుకోలేక ఎంతో మంధి అమాయక విద్యార్థులు ఆత్మ హత్యలు చేసుకుని జీవితాలను చాలించారు. ఇలాంటి వార్తలు మనం రోజూ పత్రికల్లో చూస్తూనే ఉన్నాం. ప్రైవేట్ విద్యా సంస్తల మానసిక ఒత్తిడి కారణంగా విద్యార్థిని విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నరని, మానవ హక్కులు,స్వచ్ఛంద సేవ సంస్తలు, మేధావి వర్గ విద్యా వంతులు ప్రబుత్వాలకు మొర పెట్టుకున్నా అంతగా ప్రయోజనం జరుగలేక పోయింది. ప్రబుత్వాలు నామ మాత్రపు చర్యలు తీసుకున్నట్లు కనబడుతున్నారే గాని వాస్తవ స్తితి భిన్నంగా ఉంది.ప్రైవేట్ విద్యా సంస్థలను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమవుతోంది. ఫీజుల నియంత్రణ, ప్రవేశ విధానాలు,బోధనా నాణ్యతపై కఠినమైన చర్యలు లేకపోవడం వల్ల ఈ సంస్థలు తమ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల నాణ్యతను ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రబుత్వ కళాశాలల్లో మెరుగైన విద్యా అందించడం లేదనే అపవాదు ను తుడిచి వేయాలి.అధికారులు, ప్రబుత్వం ఈ దిశ లో చర్యలు తీసుకోవాలి, గతం లో కంటే ప్రస్తుతం ప్రబుత్వ బడులు మెరుగ్గానే ఉన్నాయి. కానీ పాత అపవాదు మోసుకుని సాగుతుండటం తో ప్రైవేట్ బడులు లబ్ది పొందుతున్నాయి. ఇదే క్రమం లో ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాలు, బోధనా నాణ్యతను ఇంకా మెరుగుపరచడం ద్వారా పేద విద్యార్థులకు ఉచిత, గుణాత్మక విద్యను అందించవచ్చు. ప్రైవేట్ బడుల దోపిడిని అరికట్టవచ్చు. ప్రబుత్వం ప్రైవేట్ సంస్థలపై నిఘా ఉంచే స్వతంత్ర నియంత్రణ సంస్థలను



ఏర్పాటు చేయాలి. అప్పుడే అందరికీ సమానమైన, గుణాత్మక విద్యను అందించే దిశగా ప్రభుత్వ బడులు సాగుతాయి.

---

**ఆటలతో శారీరక దారుఢ్యంతో పాటు**

## మానసిక ఉల్లాసం



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-**
తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడా శాఖ నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా నేడు వెల్గటూర్ మండల కేంద్రంలో వాలీబాల్ క్రీడలో అండర్ 14 విభాగంలో ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభమైనట్లుకోచ్ కాంపెల్లి సతీష్ తెలిపారువెలగటూర్ మాజీ సర్పంచ్ మేరుగు మురళి,స్థానిక నాయకులు గుండాటీ సందీప్ రెడ్డి, బందెల ఉదయ్, మెరుగు నరేష్ గంధ్ర శ్రీకాంత్ రావు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోచ్ కాంపెల్లి సతీష్ మాట్లాడుతూ ఈ శిబిరాన్ని 14 లోపు ఉన్న ప్రతి ఒక్కరూ పిల్లలు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇట్టి కార్యక్రమాన్నిఉపయోగించుకోవాలని కోరారు. ఆటలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసంతో ఇతర వ్యసనాలకు దారి తీయకుండా క్రమశిక్షణలో మెరుగులు దిద్దుకోవడానికి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలిబాల్ క్రీడాకారులు మూగల సంతోష్, ఆకుల సుమన్, మేకల వికాస్, నక్క సురేష్,సాయి పటేల్, క్రీడాకారులు, ఆశా వర్కర్లు విజయ, శారద పాల్గొన్నారు

---

## బిఆర్ఎస్ కార్యకర్తకు అండగా ఎంపీ వద్దిరాజు.

## నిమ్స్ లో చెంగలి నరసింహారావును పరామర్శించిన ఎంపీ...

## వద్దిరాజు చొరవతో ఆపరేషన్...

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 6/వైరా (అక్షరంన్యూస్)**
జూలూరుపాడు మండలం వెంకన్నపాలెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త, దళిత నాయకుడు చెంగలి నరసింహారావు గత కొంతకాలంగా మెదడులో కణితి తో బాధపడుచు ఉండడంతో. ఈ విషయమై నర్సింహారావు కుటుంబ సభ్యులు, స్థానిక బి ఆర్ఎస్ నాయకులు బి ఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ ,రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దృష్టికి తీసుకెళ్లగా. ఆయన తక్షణమే స్పందించి నిమ్స్ డైరెక్టర్ బీరప్ప తో మాట్లాడి తక్షణ వైద్యం అందించాల్సిందిగా కోరారు. ఆయన సూచన వెంటనే మేరకు ఆపరేషన్ నిర్వహించి కనితిని తొలగించారు. ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స పొందుతున్న నరసింహారావును సోమవారం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పరామర్శించారు. వెంట ఉన్న నరసింహారావు సతీమణి నాగమణి, కుమార్తె నాగ శైలు లను ధైర్యంగా ఉండాలని బోధిస్తున్న వారిని ఓదార్చారు. మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని డాక్టర్లకు సూచించారు. సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా అయ్యేంతవరకు అవసరమైన సహకారం అందిస్తానని రవిచంద్ర తెలిపారు. ఆయన వెంట సీనియర్ హైకోర్టు అడ్వకేట్ ఉస రఘు, ఉమ్మడి ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దిండిగల రాజేందర్, వైరా నియోజకవర్గ బి ఆర్ఎస్ నాయకులు లాకావతు గిరిబాబు, సీనియర్ జర్నలిస్ట్ బాపట్ల మురళి ఉన్నారు.

---

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ని మర్యాదపూర్వకంగా కలిసిన...

## బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 6/ వైరా (అక్షరంన్యూస్)**
హైదరాబాదులో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ని వారి నివాసానికి వెళ్లి వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో సమావేశమై పలు వైరా నియోజకవర్గంలో జరిగే పలు అంశాల మీద సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని తెలిపారు.

---

# బాలికా సాధికారత మిషన్ 2025 రామగుండం ఎన్ టిపిసిలో ప్రారంభం





జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 6 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్
పతి వేసవిలో నిర్వహించే గర్ల్ ఎంపవర్మెంట్ మిషన్ (జెమ్) కార్యక్రమం మంగళవారం టౌన్షిప్ లోని కాకతీయ ఫంక్షన్ హాల్ లో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఎంపిక చేసిన 125 మంది బాలికలకు 28 రోజులపాటు వివిధ





అంశాలలో శిక్షణ ఇస్తారు. గత ఏడు సంవత్సరాలుగా ఈ బాలిక ఎంపవర్మెంట్ కార్యక్రమాన్ని ఎన్టీపీసీ రామగుండం విజయవంతంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా శ్రీ చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ ఎన్టీపీసీ లో బాలికలకు సాధికారత కల్పించడం అనేది ఒక గొప్ప ప్రయత్నం మాత్రమే కాదని మేము గుర్తించాముబీ ఇది పురోగతి మరియు స్థిరమైన అభివృద్ధికి అత్యవసరం. ఆడపిల్లలు ఎదగడానికి అవకాశం ఇస్తే, ప్రపంచాన్ని మార్చే శక్తి వారికి ఉంటుందని గట్టిగా నమ్ముతాము. వారు మన సమాజంలో సానుకూల పరివర్తనను నడిపించే భవిష్యత్ నాయకులు, ఆవిష్కర్తలు మరియు మార్పు-తయారీదారులు అవుతారని ఆయన అన్నారు.బాలికలందరికీ గౌరవప్రదంగా స్టడీ కిట్ %ు% యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత జనరల్ మేనేజర్లు, గుర్తింపు యూనియన్ అధికారుల సంఘం ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధులు ఈజిఎంహెచ్ఆర్ విజయ్ కుమార్ సింగర్ పాల్గొన్నారు. ఈ సంవత్సరం, ఈ 28 రోజుల రెసిడెన్షియల్ వర్క్‌షాప్‌లో పాల్గొనడానికి సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల నుండి 120 మంది తెలివైన మరియు అర్హులైన బాలికలు ఎంపికయ్యారు. ఈ నెల రోజుల ప్రయాణంలో, వారు తమ విశ్వాసం, నైపుణ్యాలు మరియు ఆకాంక్షలను పెంపొందించే పెంపొందించే వాతావరణాన్ని అనుభవిస్తారు. ప్రతి రోజు ఉదయం యోగా సెషన్‌లతో ప్రారంభమవుతుంది, ఇది శరీరం మరియు మనస్సు రెండింటినీ పునరుద్ధరించడానికి రూపొందించబడింది. పోషకాహార భోజనం వారి శారీరక శ్రేయస్సును నిర్ధారిస్తుంది, అయితే సుసంపన్నమైన పాఠ్యప్రణాళిక బ్రో-అడెన్ వారి మేధో మరియు సృజనాత్మక క్షితిజాలను అందిస్తుంది. ప్రోగ్రామ్‌లో ఇవి ఉన్నాయి:అకడమిక్ సపోర్ట్:





ఇంగ్లీష్ మరియు హిందీ వ్యాకరణం, గణితం-ఎమాటిక్స్, సైన్స్ మరియు కంప్యూటర్ అక్షరాస్యత.స్కిల్ డెవలప్‌మెంట్: లైఫ్ స్కిల్స్ ట్రైనింగ్, లీడర్‌షిప్ యాక్టివిటీస్ మరియు పర్సనాలిటీ డెవలప్‌మెంట్.సృజనాత్మక వ్యక్తీకరణ: నృత్యం, నాటకం, కళ మరియు ఇతర సహ పాఠ్యాంశాలు.శారీరక విశ్వాసం: కరాటే ద్వారా ఆత్మరక్షణ శిక్షణ.ఈ కార్యకలాపాలు ఉద్వేగభరితమైన విద్యావేత్తలు మరియు నిపుణుల బృందంచే అందించబడతాయి, ప్రతి అమ్మాయి తన సామర్థ్యాన్ని తిరిగి గుర్తించేలా ప్రేరేపించబడుతుందని నిర్ధారిస్తుంది.

---

# ఈనెల 9న రాయల శేషగిరి విగ్రహావిష్కరణ..

## హాజరుకానున్న... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..

**తల్లాడ: సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ తాతా మధు**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 6 /తల్లాడ ( అక్షరంన్యూస్)**
ఈనెల 9న తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల వెంకట శేషగిరి విగ్రహావిష్కరణ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా జరగనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ తాతా మధు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. మంగళవారం మిట్టపల్లిలోని రాయల శేషగిరి ఇంటి వద్ద మండల అధ్యక్షుడు వీర మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. రాయల శేషగిరి తల్లాడ మండలం తొలి ఎంపీపీగా అప్పటి సీఎం ఎన్టీఆర్ నాయకత్వంలో పనిచేశారని గుర్తు చేశారు.

50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో మండల ప్రజలకు, రైతులకు సేవలు అందించారని కొనియాడారు. అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా తన వాక్ చాతుర్యంతో పని చేపించగల నేర్పరి అని అన్నారు. అటువంటి నాయకుడు విగ్రహావిష్కరణకు మండల ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. విగ్రహావిష్కరణ అనంతరం బహిరంగ సభ ఉంటుందని సభలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ చేస్తున్న కార్యక్రమాలను దిశా నిర్దేశం చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరరావు కల్లూరు మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు వెంకట లాల్, జీవన్ కుమార్, దిరిశాల దాసు రావు, తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్




బంగారం, వెండి ధరలు 60 నుంచి 70 వేలకు వస్తాయని ఆశించిన వారికి షాకింగ్ న్యూస్ వచ్చేసింది. ఎందుకంటే పసిడి ధరలు మళ్లీ పుంజుకున్నాయి. గత వారం భారీగా తగ్గిన రేట్లు, ఇప్పుడు మళ్లీ పెరిగాయి. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం. దేశవ్యాప్తంగా గత వారం భారీగా పడిపోయిన ధరలకు బ్రేక్ పడింది. ఈ వారం మళ్లీ పెరుగుదల ట్రెండ్ వచ్చేసింది.ఈ క్రమంలోనే నేడు (మే 5, 2025) బంగారం ధరలు మళ్లీ పెరిగాయి (%+శీశ్రీ\ఙ్రాతీఱఙవం =ఱంవ%). సోమవారం మార్కెట్ మొదలైన నేపథ్యంలో బంగారం ధరలు ఊపందుకున్నాయి. అదే సమయంలో వెండి ధరలు భారీగా తగ్గడం విశేషం. ఈ నేపథ్యంలో మే 5, 2025న 22 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ. 87,750కి చేరుకుంది. ఇది మునుపటి రోజుతో పోలిస్తే రూ. 20 ఎక్కువ. ఇక 100 గ్రాముల 22 క్యారెట్ బంగారం ధర రూ. 8,77,500గా ఉంది. ఇక 24 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ. 22 పెరిగింది. ఈ క్రమంలో 100 గ్రాముల ధర రూ. 9,57,300కు చేరుకుంది. వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..బంగారం ధరలు పెరుగుతుంటే, వెండి ధరలు మాత్రం భారీగా తగ్గాయి. ఈ క్రమంలో మే 5న కేజీ వెండి ధర రూ. 1000 తగ్గి రూ.97,000కు చేరుకుంది. ఈ క్రమంలో హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి రేటు రూ.108,000కు చేరుకోగా, ఢిల్లీ, ముంబై, బెంగళూరులో రూ.97,000గా ఉంది. మరోవైపు చెన్నై,కేరళ, భువనేశ్వర్?లో మాత్రం రూ.108,000గా ఉంది.ప్రధాన నగరాల్లో బంగారం ధరలు..ఈ క్రమంలో చెన్నై, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 87,750గా ఉంది. ఢిల్లీలో మాత్రం ధర కాస్త ఎక్కువగా రూ. 87,900గా కలదు. అదే విధంగా, 24 క్యారెట్ బంగారం ధర ఈ నగరాల్లో 10 గ్రాములకు రూ. 95,730గా ఉంది. ఇదే సమయంలో పాట్నా, సూరత్?లో 24 క్యారెట్ గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ.95,780గా ఉండగా, 22 క్యారెట్ పసిడి ధర రూ.87,800గా ఉంది.గత రోజుల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే..మే 4, 2025 ఆదివారం రోజు బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. 22 క్యారెట్ ధర గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 87,550 కాగా, 24 క్యారెట్ పసిడి ధర 10 గ్రాములకు రూ. 95,510గా ఉంది. మే 2న మాత్రం 22 క్యారెట్ రూ. 20, 24 క్యారెట్ రూ. 22 తగ్గాయి. మే 1 రోజు మాత్రం అతిపెద్ద పతనం కనిపించింది. 22 క్యారెట్ రూ. 200, 24 క్యారెట్ రూ. 218 తగ్గాయి. ఏప్రిల్ 30 నాడు కూడా 22 క్యారెట్ రూ. 5, 24 క్యారెట్ రూ. 6 తగ్గాయి.



## ఐఎంఎఫ్ ఈడీ కేవీ సుబ్రమణియన్‌పై వేటు

**పాకిస్థాన్‌పై ఆర్థిక యుద్ధాన్ని కేంద్ర ప్రభుత్వం మరింత తీవ్రం చేసింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ)లో మన దేశం తరపున ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ)గా ఉన్న కేవీ సుబ్రమణియన్‌ను...**

**ఐఎంఎఫ్ ఈడీ కేవీ సుబ్రమణియన్‌పై వేటు**

**పాక్‌పై ఆర్థిక యుద్ధం మరింత తీవ్రం చేసేందుకే..**

న్యూఢిల్లీ: పాకిస్థాన్‌పై ఆర్థిక యుద్ధాన్ని కేంద్ర ప్రభుత్వం మరింత తీవ్రం చేసింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ)లో మన దేశం తరపున ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ)గా ఉన్న కేవీ సుబ్రమణియన్‌ను కేంద్ర ప్రభుత్వం ఆకస్మికంగా తొలగించింది. ఆయన పదవీ కాలం ఇంకా ఆరు నెలలు ఉండగానే ప్రభుత్వం ఆయనపై వేటు వేసింది. వాస్తవానికి సుబ్రమణియన్ పదవీ కాలం ఈ ఏడాది అక్టోబరుతో ముగియా ల్సి ఉంది. అయితే ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఈ నెల ఒకటో తేదీ నుంచే సుబ్రమణియన్‌కు ఉద్వాసన పలకాలని నిర్ణయించింది. ఇందుకు కారణాలు మాత్రం వెల్లడించలేదు.పాక్‌పై ఒత్తిడి పెంచేందుకే: తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పాకిస్థాన్‌పై ఒత్తిడి పెంచేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని భావిస్తున్నారు. ఐఎంఎఫ్ విషయ సేకరణపై సుబ్రమణియన్ గతంలో చేసిన వ్యాఖ్యలు ఆ సంస్థలోని చాలా దేశాలకు రుచించలేదు. దీనికి తోడు ఇటీవల ఆయన తన తాజా పుస్తకం 'ఇండియా : 100: ఎన్‌విజనింగ్ టుమారోస్ ఎకనామిక్ ప్రమోషన్' ప్రమోషన్ కోసం చేసిన ప్రచారం ఆయన స్థాయికి తగ్గట్టు లేదని ఆరోపణలు వచ్చాయి.ఈ నేపథ్యంలో ఈ నెల 9న జరిగే ఐఎంఎఫ్ సమావేశంలో పాకిస్థాన్‌కు కొత్త రుణాలు పుట్టకుండా మిగతా దేశాల మద్దతు కూడగట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ చర్య తీసుకుందని భావిస్తున్నారు. ఈ సమావేశంలో పాక్‌కు మరో విడత 130 కోట్ల డాలర్ల రుణం మంజూరు చేయడంతో పాటు ఇప్పటికే మంజూరు చేసిన రుణాల వినియోగాన్ని ఐఎంఎఫ్ సమీక్షించనుంది. ఈ నేపథ్యంలో కేంద్రం ఆకస్మికంగా సుబ్రమణియన్‌ను ఐఎంఎఫ్ ఈడీ పదవి నుంచి తొలగించాలని నిర్ణయించడం విశేషం.




స్టాక్ మార్కెట్లో ప్రస్తుతానికైతే టీ జీరో ట్రేడింగ్ ఐచ్ఛికమని క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ స్పష్టం చేసింది. అయితే ఈ వెసులుబాటు మార్కెట్ వర్గాలు క్రమంగా...ప్రస్తుతానికైతే 'టీ జీరో' ట్రేడింగ్ ఐచ్ఛికమే

ఏఐ రెండు వైపులా పదునున్న కత్తి సెబీ చీఫ్ పాండే. స్టాక్ మార్కెట్లో ప్రస్తుతానికైతే టీజీరో ట్రేడింగ్ ఐచ్ఛికమని క్యాపి.టల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ స్పష్టం చేసింది. అయితే ఈ వెసులుబాటు మార్కెట్ వర్గాలు క్రమంగా ఈ విధానానికి మారేందుకు దోహదం చేస్తుందని సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే చెప్పారు. షేర్ల అమ్మకాలు, కొనుగోళ్లు, నగదు చెల్లింపుల ప్రక్రియ ఒకేరోజు ముగిసే విధానాన్ని టీజీరో సెటిల్‌మెంట్ అంటారు. సెబీ ప్రస్తుతం ఈ విధానాన్ని తప్పనిసరి పద్దతిలో కాకుండా ఐచ్ఛిక పద్దతిలోనే అమలు చేస్తోంది. కాగా కృత్రిమ మేధ (ఏఐ) వినియోగంపైనా సెబీ చీఫ్ మాట్లాడుతూ.. ఈ సరికొత్త టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తిలాంటిదన్నారు. నియంత్రణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు సెబీ ఇప్పటికే ఏఐని వినియోగిస్తోందన్నారు. ప్రస్తుతం ఐపీఓ పత్రాల ప్రాసెసింగ్, ఇతర కార్యకలాపాల పర్యవేక్షణ కోసం దీన్ని ఉపయోగిస్తున్నట్టు వెల్లడించారు. ఏఐ టూల్స్ సాయంతో సోషల్ మీడియాలో వచ్చే అనధికారిక ఆర్థిక సలహా సేవలకు చెక్ పెడుతున్నట్టు పాండే చెప్పారు.కేంద్రీకృత కేవైసీ వ్యవస్థ: కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఇతర ఆర్థిక రెగ్యులేటరీ సంస్థలతో కలిసి కేంద్రీకృత నో యువర్ కస్టమర్ (కేవైసీ) వ్యవస్థ ఏర్పాటు కోసం పని చేస్తున్నట్టు పాండే వెల్లడించారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి అధ్యక్షతన ఒక కమిటీ ఇందుకోసం ఇప్పటికే కసరత్తు ప్రారంభించిందన్నారు. ఈ వ్యవస్థ అందుబాటులోకి వస్తే కేవైసీ విధానం అత్యంత సులభమవుతుందన్నారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## వెయ్యేళ్లనాటి ఖండ లడ్డూ..

లోకోపకార గ్రంథంలో రోజువారీ ఆహార ధాన్యంగా బార్లీని వాడుకునే కొన్ని ఉపాయా లను వివరించాడు. బార్లీ ఇంగ్లీషు పదం. మన వాళ్లు యవధాన్యం అనేవారు. బార్లీ, ఓట్స్ ఒకే కుటుంబానికి చెందినవి. సమాన గుణధర్మాలు కలిగినా మనవి కాబట్టి, బార్లీ మనకి ఎక్కువ హితవుగా ఉంటుంది.

వెయ్యేళ్లనాటి ఖండ లడ్డూ..క్రీ.శ. 1025లో, పశ్చిమ చాళుక్య ప్రభువు రెండవ జయసింహ కోరికపై 'లోకోపకార' అనే తొలి విశ్వవిజ్ఞానకోశాన్ని చావుండరాయ అనే కవి కన్నడంలో రచించాడు. ఇదే సమయంలో తూర్పు చాళుక్య ప్రభువు రాజరాజనరేంద్రుడి కోరిక మీద పావులూరి మల్లన గణితశాస్త్ర గ్రంథం సారగణిత సంగ్రహం వెలువరించాడు. సరిగ్గా వెయ్యేళ్లక్రితం దక్షిణాదిలో ప్రాంతీయ భాషల్లో వెలువడిన తొలి వైజ్ఞానిక గ్రంథాలివి. లోకోపకారం కోసం పోటీపడ్డ ఇద్దరు ప్రభువుల విజ్ఞానోపాసనకు ఇదే నిదర్శనం!

సంస్కృతంలో అప్పటివరకు నలుడి 'పాక దర్పణం' మాత్రమే ప్రామాణిక గ్రంథంగా ఉండగా, లోకోపకారంలోని సూపశాస్త్ర అధ్యాయం అనేక విస్తృతమైన వివరాలను అందించింది. 1950లో హెచ్. శేషయ్య కన్నడ టీకతో లోకోపకారాన్ని ప్రచురించగా, 2006లో ఏషియన్ అగ్రి ఫౌండేషన్ తరపున వాల్మీకి శ్రీనివాస అయ్యంగార్ దీని ఆంగ్ల అనువాదాన్ని తెచ్చారు.లోకోపకార గ్రంథంలో రోజువారీ ఆహార ధాన్యంగా బార్లీని వాడుకునే కొన్ని ఉపాయా లను వివరించాడు. బార్లీ ఇంగ్లీషు పదం. మన వాళ్లు యవధాన్యం అనేవారు. బార్లీ, ఓట్స్ ఒకే కుటుంబానికి చెందినవి. సమాన గుణధర్మాలు కలిగినా మనవి కాబట్టి, బార్లీ మనకి ఎక్కువ హితవుగా ఉంటుంది. బార్లీతో వివిధ వంటకాల గురించి చావుండరాయ వివరిచాడు:

బార్లీ పిండి: పాలను చిక్కగా మరిగించి, కడిగి శుభ్రపరచిన బార్లీని అందులో ఒక రాత్రంతా నాననివ్వాలి. మర్నాడు ఆ బార్లీని ఎండబెట్టి మెత్తగా పిండి పట్టుకుంటే బియ్యప్పిండి గోధుమపిండికి బదులుగా కూర, పులుసుల్లో చిక్కదనం కోసం వాడుకోవచ్చు.బార్లీ లడ్డూ: ఇలా తయారు చేసిన బార్లీ పిండిలో కుంకుమపువ్వు, ఏలకుల పొడి, చక్కెర కలిపి, నెయ్యి వేసి తయారుచేసిన లడ్డూలు అమితంగా చలవనిస్తాయి. తక్షణ శక్తి దాయకాలు. లివర్ని, మూత్రపిండాల్ని శక్తిమంతం చేస్తాయి.బార్లీ పాయసం: ఈ బార్లీ పిండిని పాలలో ఉడికించి కుంకుమపువ్వు, ఏలకులపొడి, పచ్చకర్పూరం, వగైరా కలిపి కాచిన పాయసం అమిత బలకరం. చలవచేస్తుంది. వేసవిలో వడదెబ్బ కొట్టకుండా ఉంటుంది.బార్లీ హల్వా: పాలలో తగినంత చక్కెర పానకం కలిపి సగం మిగిలేంతదాకా మరిగించి పైన చెప్పిన బార్లీ పిండిని కలిపి ఉడికించాలి. నెయ్యి కొద్దికొద్దిగా పోస్తూ ఈ మొత్తం ముద్దగా గట్టిపడేవరకూ కలుపుతూ ఉడికిస్తే బార్లీ హల్వా సిద్ధం. కుంకుమపువ్వు, ఏలకులపొడి, డ్రై నట్స్, డ్రై ఫ్రూట్స్ వగైరా కలుపుకోవచ్చు. మైదాతో వండిన హల్వాకన్నా ఎన్నో రెట్లు పోషకవిలువలు కలిగినది. ఆరోగ్యకరమైంది కూడా!ఖండ లడ్డూ: పైన చెప్పిన బార్లీ హల్వాలో ఖర్జూరం, తియ్యరేగుపండు లేదా ద్రాక్ష లాంటి పండ్ల గుజ్జు కలిపి, కుంకుమ పువ్వు, దాల్చినచెక్క, బిరియానీ ఆకు, పచ్చకర్పూరం లాంటివి రుచికొద్దీ కలుపుకుని ఉండలు కట్టుకొని పంచదార పొడిలో పొర్లిస్తే దాన్ని ఖండలడ్డూ అంటారని లోకోపకార పేర్కొంది.బార్లీ అప్పాలు: పైన చెప్పిన బార్లీ హల్వాని ఉండలు కట్టి వేళ్లతో గుండ్రంగా, మందంగా వత్తి నేతిలో వేగించినవి బార్లీ అప్పాలు.ఇంకా... పైన చెప్పిన బార్లీ పిండిని ఉడికిం చిన జావలో ఉప్పు నిమ్మరసం కలిపి తాగితే వడదెబ్బ నుండి బైటపడతారు. గోరువెచ్చని పాలలో ఈ పిండిని తగినంత కలిపి తోడు పెట్టి చిలికిన మజ్జిగ మంచి ప్రోబయాటిక్, ప్రీబయాటిక్ ఆహారం. ఉదయాన్నే చిలికి తాగితే మంచిది. విరేచనకారి కూడా!బార్లీలో ప్రొటీన్లు, క్యాల్షియం, ఐరన్,ఫాస్ఫరస్, జింక్ ఉన్నాయి. అధిక ఆహారపీచు (డయటరీ ఫైబర్) ఉంది. షుగర్, స్థూలకాయం సమస్యలకు బార్లీయే ప్రత్యామ్నాయం. కడుపులో మంట, విరేచనబద్ధత, వడదెబ్బ నివారించడంలో సహాయపడుతుంది. చావుండరాయ సూచించిన విధంగా, పాలలో నానబెట్టి ఎండబెట్టి పొడి చేసే బియ్యం, గోధుమ పిండికి ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు.

షార్జా షేక్..కావలసిన పదార్థాలు: గడ్డ కట్టిన చల్లని పాలు – రెండు కప్పులు, జీడిపప్పు ముక్కలు – రెండు స్పూన్లు, అరటిపండు ముక్కలు – రెండు కప్పులు, చక్కెర – రెండు స్పూన్లు, మాల్ట్ పొడరు – రెండు స్పూన్లు.

తయారుచేసే విధానం: అరటిపండు ముక్కలు, కాస్త జీడిపప్పు పలుకులు, మాల్ట్ పౌడర్ వేసి మిక్సీలో తిప్పాలి. ఆ తరవాత గడ్డకట్టిన పాలనూ చేర్చి మూడు నిమిషాలు మిక్సీ తిప్పి గ్లాసుల్లో పోసుకుని పైన మిగిలిన మాల్ట్ పౌడర్, జీడిపప్పు పలుకులతో అలంకరిస్తే షార్జా షేక్ రెడీ.

మ్యాంగో మస్తానీ.. కావలసిన పదార్థాలు: పెద్ద మామిడిపళ్లు – 3, చల్లని పాలు – ఒకటిన్నర కప్పు, చక్కెర – మూడు స్పూన్లు, పిస్తా పలుకులు – ఆరు, జీడిపప్పు పలుకలు – ఆరు, బాదం పలుకులు – ఆరు, వెనీలా ఐస్‌క్రీమ్ – ఏడు స్కూప్‌లు. తయారుచేసే విధానం: మామిడిపండు ముక్కలు, చక్కెర, పాలను బ్లెండర్ జార్‌లో తిప్పుకోవాలి. పొడవాటి గాజు గ్లాసుల్లో ఈ జ్యూస్‌ని వేసి పైన ఒక్కో ఐస్‌క్రీమ్ స్కూప్, డ్రైఫ్రూట్స్, మిగిలిన మామిడి పండు ముక్కలూ వేస్తే మ్యాంగో మస్తానీ తయారు.



## కీరదోసకాయ కాంజీ.. వేసవిలో చిల్లింగ్ చేసే టేస్టీ డ్రింక్



సమ్మర్‌లో వేడి నుంచి ఉపశమనం పొందడానికి తరచూ కూల్ డ్రింక్స్ తాగుతారు చాలామంది. ఈ సాఫ్ట్ డ్రింక్స్ కు బదులుగా రుచికరమైన కీరదోసకాయ కంజీ రెసిపీ తాగి చూడండి. నాలుకకు రుచిగా ఉంటుంది. వేసవి తాపాన్ని తరిమికొట్టి మీలో తాజా భావనను నింపుతోంది.

మండే ఎండలకు తట్టుకోలేక శరీరాన్ని చల్లబరిచే రుచికరమైన, ఆరోగ్యకరమైన పానీయం కోసం చూస్తున్నారా..అయితే, మీకోసం ఓ అద్భుతమైన రెసిపీ ఇక్కడ ఉంది. చక్కెర అధికంగా ఉండే కూల్ డ్రింక్స్, జ్యూసులకు బదులుగా ఈ సాంప్రదాయ డ్రింక్ తాగారంటే తక్షణమే రిఫ్రెష్ అవడమే కాదు. జీర్ణవ్యవస్థకు చాలా మంచిది. మరి, సులభమైన, అత్యంత రుచికరమైన దోసకాయ కాంజీ రెసిపీని ఇంట్లోనే ఎలా తయారుచేసుకోవాలో తెలుసుకోండి. వేసవిలో చల్లచల్లని అనుభూతిని సొంతం చేసుకోండి.

దోసకాయ కాంజీ అంటే ఏమిటి? దోసకాయ కాంజీ వేసవిలో హైడ్రేషన్‌ను పెంచే ఒక భారతీయ సాంప్రదాయ పానీం.కారంగా మరియు రిఫ్రెషింగ్ పానీయం. కీరదోసకాయలు, కొన్ని సుగంధ ద్రవ్యాల మిశ్రమంతో కలిపి తయారుచేసే ఈ పానీయాన్ని కొన్నిరోజుల పాటు ఎండలో పులియబెడతారు. రుచిలో పుల్లగా, కారంగా ఉండే ఈ ఆరోగ్యకరమైన పానీయంలో వేసవి తాపాన్ని పోగొట్టగలిగే పోషకాలతో పాటుగా విటమిన్ కె, సి, ప్రోబయోటిక్‌లు పుష్కలంగా ఉంటాయి. అందుకే పేగు ఆరోగ్యానికి ఇది చాలా మంచిది.

దోసకాయ కాంజీ తయారీకి కావాలసిన పదార్థాలు: 2 మీడియం సైజు దోసకాయలు ( తొక్క తీసి తురిమినవి లేదా ముక్కలుగా కట్ చేసినవి) 4 కప్పుల నీరు (మరిగించి చల్లార్చినవి) 2 టేబుల్ స్పూన్లు పసుపు 1 టీ స్పూన్ ఆవపొడి 1 టీస్పూన్ ఎర్ర కారం పొడి (ఇష్టాన్ని బట్టి వేసుకోవచ్చు) 1/2 టీస్పూన్ నల్ల ఉప్పు1/4 టీస్పూన్ ఇంగువ (ఆప్షనల్)తగినంత ఉప్పుతయారీ విధానం.. ఒక పెద్ద గిన్నెలో తురిమిన కీర దోసకాయముక్కలను, ఆవపొడి, పసుపు, ఎర్ర కారం, నల్ల ఉప్పు, ఇంగువ, ఉప్పు కలపండిఈ మిశ్రమంలో మరగబెట్టి చల్లార్చిన నీటిని వేసి బాగా కలపండి. తర్వాత ఓ గాజు సీసా లేదా జాడీలోకి ఈ మిశ్రమాన్ని పోయండి.జాడీని తేలికపాటి కాటన్ గుడ్డతో లేదా వదులుగా ఉండే మూతతో కప్పండి. పులియబెట్టే ప్రక్రియ వాయువులను ఉత్పత్తి చేస్తుంది. కాబట్టి దానిని గట్టిగా మూసివేయవద్దు.ఉష్ణోగ్రతను బట్టి జాడీని 2-4 రోజులు ఎండ తగిలే ప్రదేశంలో ఉంచండి. వాతావరణం వెచ్చగా ఉంటే పులియబెట్టే ప్రక్రియ జరుగుతుంది.అయితే, మిశ్రమాన్ని రోజుకు ఒకటి లేదా రెండుసార్లు కలుపుతూ ఉండాలి.కాంజీ పుల్లని వాసన రావడం ప్రారంభించినా.. దోసకాయలు కొంచెం మెత్తబడినా అది తాగేందుకు సిద్ధంగా ఉందని అర్థం.మీకు నచ్చిన విధంగా పులియబెట్టిన తర్వాత కాంజీని చల్లబరచండి.

## జూన్ 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ......

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్
- మే 5 నుంచి మే 19 వరకు చెక్ బౌన్స్ కేసులకు సంబంధించి ముందస్తు ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే-6( అక్షరంన్యూస్)

జూన్ 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం చెక్ బౌన్స్ కేసులకు సంబంధించి ప్రత్యేక లోక్ అదాలత్ జూన్ 9 నుంచి 14 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మే 5 నుంచి 19 వరకు ముందస్తు లోక్ అదాలత్ ను జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రత్యేక లోక్ అదాలత్ లో ఇరు వర్గాల లేదా ఒక పక్షం జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదిస్తే అందుకు సంబంధించిన కేసు వివరాలు పరిశీలించి , ఇరుపక్షాల వారిని పిలిపించి ఇరుపక్షాల సమక్షంలో, వారి న్యాయవాదుల సమక్షంలో మధ్యవర్తిత్వం నిర్వహించి ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనేందుకు ప్రయత్నం జరుగుతుందని అన్నారు.ఇరువురి సమక్షంలో రాజీ వివరాలను రాతపూర్వకంగా రాసి ఇరు వర్గాలకు అవార్డు రూపంలో కేసు పూర్తయినట్టుగా తక్షణమే అందిస్తామని తెలిపారు. చెక్ బౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని కోరారు.

జూన్ 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగిన సివిల్, క్రిమినల్, మోటార్ ప్రమాదాలు, బ్యాంక్ రికవరీ, వివాహ సంబంధ కేసులను పరిష్కరించుకోవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మే 8న జాబ్ మేళా నిర్వహణ ...

**జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 6( అక్షరంన్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 8న గురువారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎం.ఆర్.ఎఫ్. కంపెనీ లో మెకానిక్ ఆపరేటర్ గా సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో పని చేయుటకు ఆసక్తి, అర్హత గల 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు, 8వ, 9వ, 10వ తరగతి నుండి 12 వ తరగతి అర్హత, ఐ.టి.ఐ. అర్హత గల వారు అర్హులనీ, ఎంపికైన వారికి వేతనం 17 వేల 500 రూపాయలు ఉంటుందని అన్నారు.మొత్తం 550 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో తెలిపారు.

## సాంకేతిక శిక్షణ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం .... జిల్లా సంక్షేమ అధికారి రాం గోపాల్ రెడ్డి

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 6 (అక్షరంన్యూస్)

మే 18 లోగా మహిళా సాంకేతిక శిక్షణ సంస్థలో కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ కోర్సులలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.అనాథలు, నిరాశ్రయులైన ఆడపిల్లలు, అక్రమ రవాణాకు గురైన బాధితులు, బాలల సదనం, మహిళ సంస్థల్లో ఆశ్రయం పొందిన బాలికలు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని, పదవ తరగతి పాసైన బాలిక అభ్యర్థులు పాలిసెట్ ప్రవేశ పరీక్ష రాయని వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తుతో పాటు జత చేసి, జిల్లా కలెక్టరేట్ లోని మహిళా, శిశు సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో మే 18 లోగా అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రామానికి స్టేట్ బ్యాంకు కావాలని వినతిపత్రం




ఓదెల/ పెద్దపల్లి మే 06(అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియ జనరల్ మేనేజర్ కి హైదరాబాదులో ఓదెల గ్రామానికి స్టేట్ బ్యాంక్ మరియు ఎటిఎం వసతులు ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇచ్చిన తాటికొండ కృష్ణమాచారి ఈ సందర్భంగా తాటికొండ కృష్ణమాచారి మాట్లాడుతూఓదెలలో జనాభా దాదాపు 10 వేల పైచిలుకు ఉంటదని అదేవిధంగా పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ పుణ్యక్షేత్రం శ్రీభ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున దేవస్థానము కలదు అని. భక్తులు వివిద రాష్ట్రములనుండి జిల్లాల నుండి పలు ప్రాంతాలను నుండి దైవ దర్శనమునకు, రైళులు, బస్సుల ద్వారా దేవస్థానానికి వస్తూ పోతుంటారు. భక్తులకు ఎస్ బి ఐ బ్యాంకు మరియు ఏటీఎం లేక తీవ్ర ఇబ్బందులు పడులతున్నారు అని. మండల ప్రజలు, 22 గ్రామల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగస్తులు, టీచర్లు వివిధ శాఖల, ప్రవేటు ప్రభుత్వ ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, వివిధ సంఘాలు, పొదుపు సంస్థలు, రైతులు, సబ్సిడి, ఋగాలు లోను సంవత్సరానికి 90 లక్షలు లావాదేవీలు, అదేవిధంగా వృత్తి సంఘాలు, దేవస్థాన భక్తులు, దేవస్థానంకు ఏటీఎం సేవలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. ఎస్బిఐ బ్యాంకుకు వెళ్లాలంటే సుమారు 30 కిలోమీటర్లు వెళ్ళె దౌర్భగ్య పరిస్థితి. తెలంగాణ రాష్ట్ర – లో ఎక్కడ లేదు. గతంలో 06.02.2017 రోజున గన్ పౌండ్రి శాఖ ఎస్బిఐ మేనేజర్ కి బ్యాంక్ ఎర్పటు చేయా –లని వినతిపత్రం ఇవ్వడం జరిగింది అని. ఇంత వరకు ఎలాంటి స్పందన లేదు అని అన్నారు ఓదెల ఎస్బిఐ బ్యాంకు ఎటిఎం ఏర్పటు చేస్తే మాబ్యాంకు అభివృద్ధిలోకి



వస్తుంది. లావాదేవీలు బాగా నడుస్తాయి, రైతులు వరి ధాన్యం డబ్బుచి కోట్ల రూపాయలు. రైతులకు వస్తున్నాయి. రైతులు ద్వారాప్రయశీకులు, ఎక్కువ మొత్తం లో లావాదేవీలు జరుగుతాయి, డిజిటల్ సేవలు, ప్రజలు పొందుతారు .. ఏటీఎం ఎస్బిఐ బ్యాంకు ఏర్పటు చేయాలని వినతిపత్రం ఇచ్చామని అదే విధంగా పై అధికారి సానుకూలంగా స్పందిస్తూ బ్యాంకు ఏర్పాటు చేయడం కోసం తమ వంతు కృషి చేస్తానని అన్నారని తాటికొండ కృష్ణమాచారి తెలిపారు.

# సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీలను స్థానిక జనరల్ అసిస్టెంట్ (అండర్ గ్రౌండ్) లతో భర్తీ చేయండి... ఎండి.రజాక్ .

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 6 / అక్షరం న్యూస్ -: నూతనంగా విడుదల చేసిన సర్కులర్ నందు సర్ఫేస్ లో ఉన్న జనరల్ అసిస్టెంట్ పోస్టులను ఐదు సంవత్సరాల అండర్ గ్రౌండ్ సర్వీస్ చేసిన వారే అర్హులుగా సర్కులర్ విడుదల చేయడమైనది అని అలాగే సింగరేణి ఏరియాలలో ఏ ఏరియాలో నైనా సర్ఫేస్ లో జనరల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలంటే కచ్చితంగా కంపెనీ మొత్తం జనరల్ అసిస్టెంట్ (అండర్ గ్రౌండ్) వారి సీనియార్టీ ప్రకారంగా చేస్తామని సర్కులర్లో పొందుపరిచారు. అలా కాకుండా స్థానిక ఏరియాలలో(అండర్ గ్రౌండ్) లో పనిచేసే జనరల్ అసిస్టెంట్ లను సీనియార్టీ ప్రకారం సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ లుగా భర్తీచేయాలి, అలా చేయడంవల్ల అండర్ గ్రౌండ్ లో పని చేయుచున్న జనరల్ అసిస్టెంట్లకు ఎన్నో ఏళు ్లగా ఎదురుచూస్తున్న సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ పోస్టులను




స్థానికంగా అవకాశం ఇచ్చినచో ఉత్పత్తి ఉత్పాదకత పెంచడంలో సఫలీకృతలవుతారు, తద్వారా ఎవరి ఏరియాలో పనిచేస్తున్న జనరల్ అసి స్టెంట్ (అండర్ గ్రౌండ్) ఉద్యోగులు వారి ఏరియాలోని జనరల్ అసిస్టెంట్ (సర్ఫేస్) గా కొనసాగించలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు కి కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ మెమోరండం ఇవ్వడం జరిగింది.ఇందుకు సానుకూలంగా స్పందించిన జిఎం ఈ మెమోరండం ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారని అన్నారు.

ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మాట్లాడుతూ ఐఎన్టీయూసీ యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్రప్రసాద్ తో మాట్లాడి ఈ సమస్య పరిష్కారానికి యూనియన్ ద్వారా ప్రయత్నం చేస్తానని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

# పాకిస్థానీయులు ఉంటే పంపియాలని తాసిల్దార్ సునీతకు వినతిపత్రం

ఓదెల/ పెద్దపల్లి మే 06(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలో అనధికారికంగా ఎవరైనా పాకిస్తాన్ వ్యక్తులు ఉంటే వెంటనే వాళ్ళని గుర్తించి పాకిస్తాన్ కి పంపించాలని బిజెపి మండల శాఖ అధ్యక్షులు కారంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ జె సునీతకు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అక్రమంగా ఉన్న పాకిస్తాన్, జాతీయులపై కార్డన్ సెర్చ్ నిర్వహించాలి. పాకిస్తాన్ కి పంపించాలని భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం నుండి వెళ్ళిపోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు నీకు తాసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని , గత నెలలో కాశ్మీర్లోని పాహల్గామ్ లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత దేశ ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్నిరకాల వీసాలను రద్దు చేసింది మరియు వారిని భారతదేశం నుండి వెళ్ళిపోవాలని కోరింది. ఈ నిర్ణయం 2025 ఏప్రిల్ 27 నుండి అమలులోకి వచ్చింది. పర్యాటక వీసా, వ్యాపార వీసా మరియు ఇతర అన్ని రకాల వీసాలను



భారత ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది.ఈ విసాలతో ఉన్న వారందరినీ వెళ్ళిపోవాలని హెచ్చరించచడం జరిగిందని అన్నారు అదేవిధంగా.భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసినది కావున భారతదేశం నుండి వెళ్ళిపోవలసి ఉంటుంది, ఒకవేళ మన తెలంగాణ ప్రాంత వ్యాప్తంగా,అలాగే మన ఓదెల మండలంలో ఎవరైనా పాకిస్థాన్ పౌరులు అనధికారికంగా ఉంటే వారిని వెంటనే మండల రెవెన్యూ అధికారి పోలీస్ లు గుర్తించి పాకిస్తాన్ పౌరులను వెంటనే పంపించే ఏర్పాటు చేయాలని లేదంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు పెద్దపల్లి అసెంబ్లీ . ఈ దేశం తిండి తిని ఈ దేశపు గాలిపీలిచి పాకిస్తాన్ జిందాబాద్ అనేవారు కూడా పాకిస్తాన్ కి వెళ్ళిపోవాలని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో కారెంగుల శ్రీనివాస్ఓదెల మండల ప్రధాన కార్యదర్శి తీర్థాల కుమారస్వామి నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, మెరుగు రంగన్న,రాంనేని రాజేంద్రప్రసాద్,ఎంబడి కుమార్,వంగరి చందు, పోలోజో శ్రీహరి, దూరషెటి లక్ష్మణ్, మద్దెల అజయ్, తదితరులు పాల్గొన్నారు..

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా సాగుతున్న ప్రజా ప్రభుత్వ పాలన....





- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- వర్షాకాలంలోపు గ్రామాలలో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు పూర్తి..
- భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు..
- కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రివర్యులు పొంగులేటి

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 6 (అక్షరంన్యూస్)

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి, కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

కూసుమంచి మండలం నేలపట్ల గ్రామం ఎస్సీ కాలనీలో 24 లక్షలతో, మల్లేపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో 36 లక్షలు, జక్కేపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలు అంచనా విలువతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు,

15 కోట్ల అంచనా వ్యయంతో పాలేరు పట్టణ పరిధిలో సూర్యాపేట- అశ్వరావుపేట రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. నేలపట్ల గ్రామంలో పెండింగ్ అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు వర్షాకాలంలోపు పూర్తి చేస్తామని, ఇండ్లపై నుంచి వెళ్తున్న హై టెన్షన్ విద్యుత్ వైర్లను తొలగించే కార్యక్రమం చేపట్టామని, గ్రామాల మధ్య లింక్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నామని, సాగునీరు అందించే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం రేషన్ ద్వారా నిరు పేదలకు ఉగాది నుండి సన్న బియ్యం సరఫరా చేస్తుందని, ఇందిరమ్మ కమిటి అందించిన జాబితా ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతలో నిరుపేదలకు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎక్కడా చిన్న పొరపాటు జరగడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని, యాసంగి సీజన్ లో కూడా రైతులకు బోనస్ చెల్లిస్తామని అన్నారు.రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకున్నామని అన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద పేద కుటుంబానికి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

రైతులు, నిరుద్యోగులు, మహిళలు, గ్రామీణ నిరుపేదలకు ఇచ్చిన భరోసా ప్రకారం చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఇచ్చిన ప్రతి మాటను పేదవానికి చేర్చడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఏడిఏ సరిత, కూసుమంచి మండల తహాశీల్దార్లు కరుణశ్రీ, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే లక్ష్యంగా పాలన....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- గ్రామాలలో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు..
- ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసిన మంత్రివర్యులు పొంగులేటి







ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 6 (అక్షరంన్యూస్)

పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామం ఎస్సీ కాలనీలో 52 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలు, 6 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న పాలేరు గ్రామం సూర్యాపేట -అశ్వరావుపేట రోడ్డు సెంట్రల్ లైటింగ్, డివైడర్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, ఒక కోటి 50 లక్షలతో నిర్మించనున్న మారెమ్మ టెంపుల్ - కేంద్రీయ విద్యాలయ రోడ్డు కరుణగిరి జంక్షన్ అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేసి, గోల్లపాడు గ్రామంలో 16 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సిసి రోడ్ల నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేసారు.

ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి ప్రాధాన్యత భావిస్తూ పాలన సాగిస్తుందని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్, ఉగాది నుండి సరఫరా చేస్తున్న సన్న బియ్యం సరఫరా, మొదటి విడత రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. గ్రామాలలో సిసి రోడ్లు వేస్తున్నామని అన్నారు.

తరతరాల నుండి మనకు ఉన్న ఆస్తుల పట్ల గత ప్రభుత్వం ధరణి పేరుతో అభద్రత కల్పించిందని, రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించి భూ భద్రత కల్పించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

గత ప్రభుత్వం మన మీద అప్పుల భారం పెట్టినప్పటికీ ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. గోల్లపాడు గ్రామంలో రోడ్డు విస్తరణ పనులకు ఒప్పుకొని స్థలాలు కేటాయించిన ప్రజలకు మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు. నిర్వాసితులకు ప్రభుత్వం తరఫున ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటామని అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పెద్దతండా వద్ద కళ్యాణలక్ష్మి పథక లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడివో కుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో, సకాలంలో పూర్తి చేయాలి...





**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు.**

**నగరంలోని 46వ డివిజన్ లో సిసి డ్రైన్స్, కల్వర్ట్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రివర్యులు తుమ్మల.**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 6 (అక్షరంన్యూస్)

అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం నగరంలోని 46వ డివిజన్, జూబ్లీపురాలో 33.95 లక్షల మునిసిపల్ సాధారణ నిధులతో నిర్మించనున్న సిసి డ్రైన్స్, కల్వర్ట్ నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత అధికారులతో పాటు ప్రజలపై ఉందన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు ప్రజాప్రతినిధులు నిరంతరం పరిశీలన చేయాలని, లోటుపాట్లు ఉంటే, కమిషనర్ దృష్టికి తేవాలని అన్నారు. నగరాన్ని సుందర, స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుటకు అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలి

**వెస్ట్ జోన్ డిసిపి రాజమ హేంద్రనాయక్**

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మే 6 :

వర్ష సూచన కారణంగా రైతులకు మేం భరోసాగా ఉంటామని మీకు మేము ఎల్లవేళలా అందుబాటులో ఉంటమాని రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జనగామ వెస్ట్ జోన్ డిసిపి రాజా మ హేంద్రనాయక్, సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి రైతులకు సూచనలు ఇచ్చారు. మంగళవారం రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామంలో ఐకేపీ సెంటర్ ను సందర్శించి పలు సూచనలు చె శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎల్లవేళలా పంటలను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ఇన్చార్జిని అడిగి ఫైళ్లను పరిశీలించారు. రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో కస్తూరి, ఇంచార్జి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## 14 మంది అసిస్టెంట్ ఇంజినీర్ లకు మండలాల కేటాయింపు పూర్తి......

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- హౌజింగ్ శాఖ పరిధిలో నూతనంగా విధుల్లో చేరిన 14 మంది ఏఈ లు..





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 6 (అక్షరంన్యూస్)

హౌజింగ్ శాఖ బలోపేతం చేస్తూ ఔట్ సోర్సింగ్ పద్ధతిన ఖమ్మం జిల్లాకు ప్రభుత్వం కేటాయించిన 14 మంది అసిస్టెంట్ ఇంజినీర్ లకు మండలాల కేటాయింపు చేస్తూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు తెలంగాణ స్టేట్ హౌజింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, ఖమ్మం విభాగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అసిస్టెంట్ ఇంజనీర్లను కేటాయించిందని కలెక్టర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నూతన ఏఇ లు కలెక్టర్ ని కలిశారు. ఈ సందర్భంగా కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. కామేపల్లి మండలానికి డి. నగేష్, నేలకొండపల్లి మండలానికి వి. లింగా, రఘునాథపాలెం మండలానికి జి. పుష్ప, చింతకాని మండలానికి టి. సుప్రియ, తల్లాడ మండలానికి షేక్ అస్మా, ఏన్కూరు మండలానికి బి. స్నేహ, కల్లూరు మండలానికి ఎన్. సాయి పవన్, వేంసూరు మండలానికి ఎం. శ్రీనివాస్, ముదిగొండ మండలానికి బి. సతీష్, ఎర్రుపాలెం మండలానికి పి. గోపి, సత్తుపల్లి మండలానికి వి. పవన్ కళ్యాణ్, పెనుబల్లి మండలానికి వై. కమల్ ప్రసాద్, కూసుమంచి మండలానికి ఏ. రవి, తిరుమలాయపాలెం మండలానికి కే. మిథున్ కుమార్ అసిస్టెంట్ ఇంజనీర్లను కలెక్టర్ కేటాయించారు. అసిస్టెంట్ ఇంజనీర్లు సంబంధిత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు వెంటనే రిపోర్ట్ చేయాలని, అసిస్టెంట్ ఇంజనీర్లకు ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతలు అప్పగించాలని, వారి పనితీరు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా హౌజింగ్ ఇఇ భూక్యా శ్రీనివాస్, డిఇ లు, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్..




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 6( అక్షరంన్యూస్)

ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సెక్షన్ సూపరిండెంట్ గా భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన యండీ. హనీఫ్ కుటుంబ సభ్యులకు రూ.14,98,610/- భద్రత ఎక్స్గ్రేసియా చెక్కు ను మంగళవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

## రఘునాథపల్లి మండల బీజేపీ పుప్పాల వేణుకుమార్ నియామకం

జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) మే 06:



బిజెపి రఘునాథపల్లి మండల అధ్యక్షులుగా రెండవ సారి మండల గూడెం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పుప్పాల వేణు కుమార్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా తనపై నమ్మకంతో రఘునా భపల్లి మండల అధ్యక్షునిగా రెండో సారి అవకాశం కల్పించిన జనగామ జిల్లా రథ సారథి సౌడ రమేష్., సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండె విజయరామారావు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమే ష్, మాజీ జిల్లా అధ్యక్షులు దశమంత్ రెడ్డి. జిల్లా కోర్ కమిటీకి, అసెంబ్లీ కన్వీనర్ అంజి రెడ్డి, జిల్లా నాయకులకు, మండల నాయకులకు, కార్యకర్తలకు. శ్రేయోభిలాషులకు ధన్యవాదములు తెలిపారు

# చిత్రోదయం

## తండ్రి కాబోతున్న వరుణ్ తేజ్




ప్రేమ పెళ్లి చేసుకున్న మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, హీరోయిన్ లావణ్య త్రిపాఠి అందరికి షాక్ ఇచ్చారు. చాలా కాలంగా లవ్‌లో ఉన్నఈ జంట తమ బంధాన్ని సీక్రెట్ గా ఉంచారు. వరుణ్ తేజ్ - లావణ్య మధ్య ఏదో నడుస్తోందని మీడియా కోడై కూసింది. మెగా కాంపౌండ్‌లో లావణ్య త్రిపాఠి ఎక్కుగా కనిపిస్తుండటం.. మెగా - అల్లు కుటుంబాలలో ఏ శుభకార్యం జరిగినా పాల్గొనడంతో ఈ అనుమానాలకు తావిచ్చింది. ఇద్దరూ ఈ గాసిప్స్‌పై మౌనంగానే ఉన్నారు. కానీ మొత్తనికి తమ రిలేషన్‌పై మౌనం వీడిన వరుణ్ - లావణ్య పెద్దల అంగీకారంతో ఒకటయ్యారు. ఇక తాజాగా ఈ యంగ్ కపుల్స్ కు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ జంట త్వరలో తల్లిదండ్రులు కాబోతున్నారు. ఈ విషయాన్ని స్వయంగా వరుణ్ తేజ్, లావణ్య అఫీషియల్ గా ప్రకటించేసారు. ఒక బ్యూటిఫుల్ పిక్ ని షేర్ చేసుకొని తాము అతి త్వరలోనే తల్లిదండ్రులు కాబోతున్నట్టుగా రివీల్ చేశారు. వరుణ్ కూడా 'జీవితంలో అత్యంత అందమైన పాత్ర పోషించనున్నాను' అని క్యాప్షన్ పెట్టేశాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా సినీ ప్రముఖులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మొత్తనికి వరుణ్ తండ్రి కాబోతున్నాడు. మెగా ఫ్యామిలి లోకి మరో వారసుడు రాబోతున్నారు. మొన్నటి వరకు వైరల్ అవుతున్న ఈ వార్త కన్ఫర్మ్ అయ్యింది.

## క్యాథరిన్ థెస్రాకు బంపర్ ఆఫర్




టాలీవుడ్‌లో అందం అభినయంతో ఆకట్టుకొనే గ్లామర్ హీరోయిన్ లో క్యాథరిన్ త్రెసా ఒకరు. 'చమ్మక్ చలో' మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ- ఇచ్చి నానితో 'పైసా', అల్లు అర్జున్‌తో 'ఇద్దరు అమ్మాయిలతో', 'రుద్రమదేవి', 'సరైనోడు' వంటి చిత్రాల్లో నటించింది. వరుస విజయాలతో దూసుకెళ్లిన క్యాథరిన్ తెరపై కనిపించి చాలాకాలం అవుతుంది. అవకాశాలు తగ్గడంతో సైలెంట్ అయిపోయింది. సోషల్ మీడియాలో కూడా కనిపించడం లేదు. ఇక తాజాగా ఈ అమ్మడు బంపర్ ఆఫర్ కొట్టేసింది..మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి కాంబోలో మంచి ఫ్యామిలీ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ మే లాస్ట్ వీక్ లో ప్రారంభం కానుంది. పూజా కార్యక్రమాలు, ఓపెనింగ్ అయిపోయింది కాబట్టి నేరుగా సెట్స్ లోకి వెళ్ళిపోతారు. ఇక ముందు నుంచి వైరల్ అవుతున్నట్లు-గా మెయిన్ హీరోయిన్‌గా నయనతార ఒకే అయిన విషయం తెలిసిందే. ఇక రెండో కథానాయికగా క్యాథరిన్ త్రెస్సా ఓకే అయ్యిందట. సెకండ్ హీరోయిన్ అయినప్పటికి చిరుతో ఒకటి రెండు పాటలు ఉండడోతున్నయట. అయితే ఇక్కడ క్యాథరిన్ చిరుకి సంబందించి ఓ వార్త వైరల్ అవుతుంది..ఏంటీ- అంటే.. చిరంజీతో నటించే అవకాశం క్యాథరిన్ కు 2017లోనే వచ్చిందట. 'ఖైదీ నెంబర్ 150' కోసం వివి వినాయక్ తొలుత ఆమెనే అనుకున్నారట. కానీ సుష్మితతో వచ్చిన విబేధాల కారణంగా క్యాథరిన్‌ని తప్పించి కాజల్ అగర్వాల్‌ని తీసుకున్నారట. ఇక కట్ చేస్తే తొమ్మిది సంవత్సరాల తర్వాత క్యాథరిన్ తిరిగి ఆ ఛాన్స్ దక్కించుకోవడం విశేషం.



## కర్నాటక షూటింగ్ ముగించిన ఎన్టీఆర్

జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమాతో ఫుల్ బిజీగా గడిపేస్తున్నాడు. కర్ణాటకలో మొన్నటి వరకు షూటింగ్ నిర్వహించారు. షూటింగ్ సెట్స్ నుంచి తాజాగా ఎన్టీఆర్ హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్ట్ వద్ద ఎన్టీఆర్ స్టైలిష్ లుక్ లో కనిపించారు. చూస్తుంటే చాలా రగ్గుడ్ లుక్ లో ఉన్నారు. కాస్త బక్కగా మారిపోయిన ఎన్టీఆర్.. గుబురు గడ్డంతో కొత్త లుక్ లోకి మారిపోయాడు. ఇందుకు సంబంధించిన పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జూనియర్ ఎన్టీఆర్ ఇలాంటి లుక్ లో గతంలో కనిపించాడు. మళ్లీ ఇప్పుడే కనిపిస్తున్నాడు. ఓ వైపు వార్-2 పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అది ఇంకా రిలీజ్ కాకముందే ప్రశాంత్ నీల్ మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లాడు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. 2026 జూన్ 25న రిలీజ్ చేస్తున్నట్టు- ఇప్పటికే ప్రకటించారు. త్వరలోనే విదేశాల్లో షూటింగ్ ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. ప్రశాంత్ నీల్ మూవీ అంటే కచ్చితంగా ఎలివేషన్లు ఉండాల్సిందే. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ కు ఎలాంటి ఎలివేషన్లు ఉంటాయో చూడాలి. ఈ మూవీలో ఇంకా నటీ-నటు-లను తీసుకుంటూనే ఉన్నారు.




## క్షమాపణలు చెప్పేసిన సోనూ నిగమ్

కొన్ని రోజులుగా సింగర్ సోనూనిగమ్ పేరు వార్తల్లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన కర్ణాటక ప్రేక్షకులకు క్షమాపణలు చెప్పారు. బెంగళూరులో జరిగిన కాన్సర్ట్‌లో ఆయన చేసిన కామెంట్స్‌పై 'కర్ణాటక రక్షణ వేదిక' బెంగళూరు సిటీ యూనిట్ అధ్యక్షుడు ధర్మరాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైన విషయం తెలిసిందే. తాజాగా ఈ మొత్తం వ్యవహారంపై సోనూనిగమ్ క్షమాపణలు చెప్పారు. మొదట తన కామెంట్స్‌పై పూర్తి వివరణ ఇచ్చిన ఆయన.. తాజాగా మరో పోస్ట్‌లో కన్నడ ప్రేక్షకులకు క్షమాపణలు చెప్పారు. సారీ కర్ణాటక.. నాకున్న అహం కంటే మీపై ఉన్న ప్రేమే ఎక్కువ అని పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఆ పోస్ట్ వైరల్‌గా మారింది. ఇక ఈ వ్యవహారంపై వారంలోగా ఇన్వెస్టిగేషన్‌కు హాజరుకావాలంటూ బెంగళూరు పోలీసులు గాయకుడికి నోటీ-సులు జారీ చేశారు. మరోవైపు, సోనూపై 'కర్ణాటక ఫిల్మ్‌ఛాంబర్ ఆఫ్ కామర్స్' బ్యాన్ విధించినట్టు- సమాచారం. ఏప్రిల్ 26న సోనూనిగమ్ బెంగళూరులో ఓ కాన్సర్ట్



నిర్వహించారు. ఆ వేదికపై ఆయన పాటలు పాడుతున్న సమయంలో ఓ అభిమాని కన్నడలోనే పాడాలంటూ డిమాండ్ చేశాడు. దీంతో, సహనం కోల్పోయిన సోనూ పాడడం ఆపేసి కన్నడ ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడారు. భాషపై తనకు కూడా అభిమానం ఉందన్నారు. కన్నడ భాషను తాను గౌరవిస్తానని చెప్పిన ఆయన.. ఆ అభిమాని తనను బెదిరించినట్లు- మాట్లాడటం నొప్పించిం దన్నారు. పహల్గాం విషాదాన్ని ప్రస్తావించారు. 'పహల్గాంలో ఏం జరిగిందో దానికి ఇదే కారణం. కచ్చితంగా ఇదే.. ఇప్పుడు మీరు ఏం చేశారో అలాంటి కారణంగా ఆ దాడి జరిగింది. డిమాండ్ చేసే ముందు కనీసం మీ ముందు ఎవరున్నారో చూడండి' అని ఘాటుగా స్పందించారు.

## మ్యాచ్ రద్దుతో రెండు జట్లలో పెరిగిన టెన్షన్

2025లో 55 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. లీగ్ స్టేజీ క్లైమాక్స్‌కు చేరుకుంది. ఇంకా ఒక్క జట్టు కూడా అధికారికంగా ప్లేఆఫ్‌లో తమ బెర్త్ ఖరారు చేసుకోలేదు. అయితే ఇదివరకే సీఎస్కే, రాజస్తాన్ జట్లు ప్లే ఆఫ్ రేసు నుంచి తప్పుకోగా.. సోమవారం రాత్రి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో సర్‌రైజర్స్ సైతం ఇంటి బాట పడుతోంది. ఉప్పల్ స్టేడియంలో జరిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో టాప్ 4 స్థానాలకు పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారింది. ఆర్సీబీ జట్టు 11 మ్యాచ్‌లలో 8 మ్యాచ్‌లలో గెలిచి, 3 ఓడింది. 16 పాయింట్లతో ఉన్నా కూడా ఇంకా ఆర్సీబీకి ప్లేఆఫ్ టిక్కెట్ ఖరారు కాలేదు. అయితే కచ్చితంగా ప్లేఆఫ్ చేరుతుంది. ఇతర జట్ల పాయింట్లు గమనిస్తే ఆర్సీబీని ప్లేఆఫ్‌కు చేర్చవచ్చు. అయితే ఆర్సీబీ కి ప్లేఆఫ్ కంటే టాప్ 2లో ఉండటంపై ఎక్కువ ఫోకస్ చేసింది. టాప్ 2 జట్లకు ఫైనల్‌కు చేరడానికి 2 అవకాశాలు ఉంటాయి. పంజాబ్ కింగ్స్ 11 మ్యాచ్‌లలో 7 విజయాలతో పాయిట్స్ టేబుల్‌లో 2వ స్థానంలో ఉంది, ఒక మ్యాచ్ రద్దు అయింది. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలోని ఈ జట్టుకు 15 పాయింట్లు ఉన్నాయి. ప్లేఆఫ్‌కు చేరడానికి మరో మ్యాచ్ గెలవాల్సి ఉంటుంది. హైదరాబాద్‌తో మ్యాచ్ రద్దు కావడంతో ఢిల్లీ క్యాపిటల్స్ పాయింట్ల టేబుల్ లో 5వ స్థానంలో ఉంది, ఢిల్లీ ఖాతాలో 13 పాయింట్లు ఉన్నాయి.



దానికి ఇంకా 3 మ్యాచ్‌లు ఉన్నాయి, అవన్నీ గెలిస్తే 19 పాయింట్లతో తిరుగు లేకుండా ప్లే ఆఫ్ చేరుకోవచ్చు. ఢిల్లీ తరువాత 3 మ్యాచ్‌లలో కనీసం 2 మ్యాచ్‌లు గెలవాలి. నిన్న మ్యాచ్ రద్దు అయి ఢిల్లీకి ఒక పాయింట్ రావడంతో ఇతర జట్లపై ఒత్తిడి పెరిగింది.కోల్‌కతా నైట్ రైడర్స్‌తో పాటు గుజరాత్ టైటాన్స్ , ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్‌పై ఒత్తిడి పెరిగింది. ఒక్క మ్యాచ్ ఓడినా వారు రేసులో వెనుకంజ వేయాల్సి వస్తుంది. కోల్‌కతా 11లో 5 మ్యాచ్‌లు గెలిచింది, దానికి 11 పాయింట్లు ఉన్నాయి. ప్రస్తుతం కేకేఆర్ ఆరవ స్థానంలో ఉంది. ఇంకా 3 మ్యాచ్‌లు ఉన్నాయి. అన్నీ గెలిస్తే 17 పాయింట్లకు చేరుకోవచ్చు. కోల్‌కతాలాగే లక్నో కూడా 11లో 5 మ్యాచ్‌లు ఓడింది, గత 3 మ్యాచ్‌లలో వరుస ఓటములతో డీలా పడిన లక్నో 10 పాయింట్లతో జట్టు 7వ స్థానంలో ఉంది. కానీ ఎస్ఆర్ హెచ్ మ్యాచ్ ఢిల్లీ ఓడిపోయి ఉంటే అది ఈ జట్లకు కలిసొచ్చేది. కానీ వర్షం కారణంగా మ్యాచ్ రద్దయి ఢిల్లీకి కాస్త ఉపశమనం కలిగింది.

## నగరంలో మరోమారు హైడ్రా దాడులు


**గచ్చిబౌలీ సంధ్యాకన్వెన్షన్‌లో కూల్చివేతలు**

**మైలార్‌దేవ్ పల్లిలోనూ ఆక్రమణల తొలగింపు**

హైదరాబాద్,మే6 హైదరాబాద్ నగరంలో హైడ్రా మరోసారి భారీగా కూల్చివేతలను చేపట్టింది. గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకొని మినీ హాల్, ఫుడ్ కోర్ట్స్‌తో పాటు- అనేక అనుమతులు లేని నిర్మాణాలను తొలగించారు. ఉదయం నుంచే మూడు భారీ బుల్డోజర్ల సహాయంతో కూల్చివేతల ప్రక్రియ ప్రారంభమైంది. పోలీసులు ఘటనా స్థలంలో బందోబస్తును ఏర్పాటు చేసి, ఎవరికీ లోపలికి వెళ్లేందుకు అనుమతించలేదు. ఈ కూల్చివేతలు ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ- లేఅవుట్ పరిధిలో నిర్వహించబడ్డాయి. సంబంధిత లేఅవుట్‌కు ప్రభుత్వ అనుమతులు లేకుండానే రోడ్లు, పార్కులు వంటి ఉమ్మడి భూములపై ఆక్రమణలు జరిగాయని తెలుస్తోంది. రోడ్లను ఆక్రమించి నిర్మించిన గదులు, రెస్టారెంట్లు-, ఫుడ్ కోర్టులు వంటి కట్టడాలను హైడ్రా అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా పలువురు ప్లాట్ యజమానులు తమ స్థలాలు కనబడకుండా అక్రమ నిర్మాణాలు చేసినట్టు- ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. అనుమతులు లేకుండా నిర్మించిన వంటగదులు, రెస్ట్‌రూములు, మినీ హాల్ వంటి నిర్మాణాలన్నీ హైడ్రా అధికారుల పర్యవేక్షణలో కూల్చివేశారు. అంతే కాకుండా, జీ ప్లస్ 2 అంతస్థుల్లో నిర్మించిన మూడు ఐరన్ షెడ్లు కూడా తొలగించబడ్డాయి. అదనంగా లేఅవుట్‌ను ఆక్రమించి వేసిన రేకుల ఫెన్సింగ్‌ను కూడా అధికారులు తొలగించారు. నగర శ్రేయస్సు కోసం, భవిష్యత్తులో ఇటువంటి అక్రమ నిర్మాణాలకు తావు లేకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- అధికారులు పేర్కొన్నారు. శాసనానుగుణంగా మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపోతే రాజేంద్రనగర్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లిలో కూడా కూల్చివేతలు చేపట్టింది . స్థానిక ఇందిరా గాంధీ సొసైటీలో ఆక్రమణలను తొలగించారు హైడ్రా అధికారులు. రోడ్డును ఆక్రమించి ప్రహారీగోడ నిర్మించటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని హైడ్రకు ఫిర్యాదు చేశారు స్థానికులు. స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు అధికారులు. ఈ క్రమంలో హైడ్రా అధికారులతో వాగ్వాదానికి దిగారు ఆక్రమణదారులు .ప్రహారీగోడ నిర్మించిన స్థలం తమదే అంటూ అధికారులతో వాగ్వాదానికి దిగారు ఆక్రమణదారులు. దీంతో ఘటనాస్థలం దగ్గర ఉద్రిక్తత నెలకొంది.

# క్రీడోదయం


## అనసూయకు ఫ్యామిలీ సపోర్ట్



అనసూయ భరద్వాజ్.. ఈ పేరుకు పరిచయం అక్కర్లేదు. బుల్లి తేరపై జబర్దస్త్ షో ద్వారా యాంకర్‌గా ఎంట్రీ- ఇచ్చి సెన్సేషన్ క్రియేట్ చేసింది. తన అందం, అభినయంతో చెరగని ముద్ర వేసుకుని, తనకంటూ స్పెషల్ ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. ఈ ఇమేజ్ కాస్త తనకు వరుస సినిమా అవకాశాలు కూడా తెచ్చి పెట్టింది. ఇప్పటి వరకు 'క్షణం', 'రంగస్థలం', 'పుష్ప', 'ఖిలాడీ' వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. చివరిగా పుష్ప 2, రాజాకార్ వంటి చిత్రాల్లో నటించింది. నెక్స్ట్ పవన్ కళ్యాణ్ 'హరి హర వీరమల్లు : పార్ట్ 1' చిత్రంతో అలరించబోతోంది. అలాగే వీటితో పాటు-గా 'ఫ్లాష్ బ్యాక్', 'వోల్ఫ్' అనే చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. ఇక మూవీస్ విషయం పక్కన పెడితే వ్యక్తి గతంగా అనసూయ చాలా స్ట్రాంగ్ అని చెప్పాలి. ఆమె వస్త్రధారణ పై ఎన్నో ట్రోల్స్ వస్తున్న ఎదుర్కొంటూ వారికి తగిన సమాధానం ఇస్తూ ఉంటుంది. అయితే తాజాగా ఈ అమ్మడు కెరీర్ విషయంలో తన ఫ్యామిలీ సపోర్ట్ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకుంది..ఇలాంటి బట్టలు వేసుకుంటే ఇంట్లో వారు ఆమెను ఏం అనడం లేదా? అని కొన్ని ప్రశ్నలు సోషల్ మీడియా వినిపిస్తున్నాయి వాటి మీద మీ అభిప్రాయం ఏంటని ప్రశ్నించగా.. అనసూయ మాట్లాడుతూ.. 'ఇంట్లో భార్యగా, కోడలిగా, తల్లిగా, ఒక మహిళగా నా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ఉన్నాను. అందుకే నా కుటుంబం మొత్తం నా వృత్తికి ఎంతో సహకరిస్తారు. నా భర్త సుశాంక్ భరద్వాజ్ తో తెరపై 15 ఏళ్ల వరకు నా కెరీయర్ ఉంటుందని ముందే పర్మిషన్ తీసుకున్నా. అనుమతి తీసుకున్న తర్వాతే టెలివిజన్ రంగంలో అడుగు పెట్టాను. ఇక డ్రెస్సింగ్ విషయంలో నేను నా ఫ్యామిలీ క్లారిటీగా ఉన్నాం' అంటూ చెప్పుకొచ్చింది.

## అన్ క్యాప్డ్ ప్లేయర్ రూల్ పై గావస్కర్ విమర్శలు

గతేడాది ఐపీఎల్ మెగా వేలానికి ముందు తీసుకొచ్చిన అన్ క్యాప్డ్ ప్లేయర్ రూల్ ను దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ విమర్శించాడు. చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ఎంఎస్ ధోనీ కోసమే బీసీసీఐ ఈ రూల్ తీసుకొచ్చిందని మండిపడ్డాడు. ఈ రూల్ ప్రకారం అంతర్జాతీయ క్రికెట్ వరుసగా ఐదేళ్లు ఆడని ప్లేయర్లని అన్ క్యాప్డ్ ప్లేయర్ కేటగిరీలో రిటైన్ చేసుకోవచ్చు. ఇలాంటి ఆటగాళ్లకు గరిష్టంగా రూ.4 కోట్ల వరకు చెల్లించవచ్చు. ముఖ్యంగా ఈ రూల్ ద్వారా చెన్నై జట్టు బాగా లాభపడింది. ధోనీ లాంటి ఆటగాడిని కేవలం రూ.4 కోట్లకే దక్కించుకుంది. అతని కోసమే ఇలాంటి రూల్ ను రూపొందించారా.? అని చాలా విమర్శలు వెల్లువెత్తాయి. అలాగే సందీప్ శర్మను కూడా అన్ క్యాప్డ్ ప్లేయర్ హోదాలోనే ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్ రిటైన్ చేసుకుంది. ఇలా 12 మంది ప్లేయర్లను రిటైన్ చేసుకోగా.. ఇందులో అంతర్జాతీయ క్రికెట్ ఆడి లాభపడిన ఐదారుగురు క్రికెటర్లు ఉన్నారు. ఐపీఎల్లో యువ ఆటగాళ్లకు అందించే ప్రైజ్ మనీపై ఆంక్షలు ఉండాల్సిన అవసరముందని గావస్కర్ అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ వేలంలో అంచనాలకు మించి, కోట్ల రూపాయలకు అమ్ముడు పోయిన ప్లేయర్లు తర్వాత ఆటలో ఘోరంగా విఫలమయ్యారని గుర్తు చేశాడు. ఇలా పెద్దమొత్తంలో వచ్చిన అమౌంట్ ఆటగాళ్ల ఏకాగ్రతను, ఆటపై చిత్తశుద్ధిని దెబ్బతీస్తోందని వ్యాఖ్యానించాడు. ఆటగాళ్లలో ఆడాలన్న కసిని, చంపేస్తుందని పేర్కొన్నాడు. ఏదేమైనా ఐపీఎల్ యాజమాన్యం దీనిపై దృష్టి సారించాలని పేర్కొన్నాడు. ఇక గతేడాది మెగా వేలంలో కోట్లాది రూపాయల ధరతో ఆటగాళ్లపై కనకవర్షం కురిసింది. రూ.27 కోట్లతో రిషభ్ పంత్ ను లక్నో సూపర్ జెయింట్స్ సొంతం చేసుకుంది. 18 ఏళ్ల లీగ్ చరిత్రలో తనే అత్యంత ఖరీదైన ప్లేయర్ కావడం విశేషం. అయితే తనకు పెట్టిన ధరకు అనుగుణంగా పంత్ రాణించలేక పోతున్నాడు. ఇప్పటివరకు ఆడిన మ్యాచ్ ల్లో కేవలం ఒకే ఒక అర్ధ సెంచరీ సాధించాడు. దీని వల్ల ప్లే ఆఫ్ ఎలిమినేషన్ అంచున లక్నో నిలిచింది. ఇక పంత్ మాదిరిగానే అంచానాలకు మించి కనకవర్షం కురిసిన కొంతమంది ఆటగాళ్లు తుస్సుమన్నారు. కనీసం రంజీ మ్యాచ్ లు కూడా ఆడని ఆటగాళ్లపై డబ్బులు కుమ్మరించడంతో, అందులో కొంతమంది ఘోరంగా విఫలమై నిరాశ పరుస్తున్నారు. ఐపీఎల్లో ధన ప్రవాహంతోనే ఇలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయని గావస్కర్ ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. ముమ్ముందు ఐపీఎల్ యాజమాన్యం దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.



## కెప్టెన్సీ బాధ్యతతో బ్యాటింగ్‌పై ప్రభావం చూపుతుంది


### అందువల్లే కెప్టెన్సీ వదులుకున్నా: విరాట్ కోహ్లి



టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ క్రికెట్?లో అనేక రికార్డులు సృష్టించాడు. ఇతర ప్రేయర్లు అసాధ్యం అనుకున్న ఎన్నో ఘనతలు కోహ్లీ సాధించాడు. అయితే బ్యాటర్?గా సూపర్ సక్సెస్ అయిన, విరాట్ కెప్టెన్?గానూ రాణించాడు. గతంలో అటు టీమ్ఇండియాతోపాటు, ఇటు డొమెస్టిక్?లో ఆర్సీబీ జట్టును నడిపించాడు. కానీ, కొంతకాలానికే కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. అయితే అలా ఎందుకు చేయాల్సి వచ్చిందో విరాట్ తాజాగా వివరించాడు.తొలుత 2021 వరల్డ్‌కప్ తర్వాత టీ20ల కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. ఓ సంవత్సరం అనంతరం సౌతాఫ్రికాతో ఓటమి తర్వాత టెస్టు కెప్టెన్సీని బాధ్యతల వదులుకున్నాడు. 2021 ఐపీఎల్ టోర్నీ తర్వాత బెంగళూరు జట్టు పగ్గాలు కూడా వదిలేశాడు. విరాట్ ఇలా కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకోవడం అప్పట్లో సంచలనంగా మారింది. అప్పుడు తాను కెప్టెన్సీ ఎందుకు వదులుకున్నాడో తాజాగా విరాట్ క్లారిటీ ఇచ్చాడు.'ఆర్సీబీ బోల్డ్ డైరీస్' పాడ్?కాస్ట్?లో తాజాగా మాట్లాడిన విరాట్ దీనిపై క్లారిటీ ఇచ్చాడు. కెప్టెన్సీ బాధ్యత ఒత్తిడి వల్ల తన బ్యాటింగ్?పై ప్రభావం పడడం వల్లే కెప్టెన్సీ వదులుకున్నట్లు విరాట్ తెలిపాడు. బ్యాటింగ్?లో రాణించడం కోసమే కెప్టెన్సీ నుంచి తప్పుకున్నట్లు చెప్పాడు.'2016- 2019 మధ్యలో నేను తీవ్ర ఒత్తిడికి గురయ్యా. టీమ్ఇండియాకు 7- 8ఏళ్లు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు తొమ్మిది సంవత్సరాలు కెప్టెన్?గా వ్యవహరించాను. నేను ఆడిన ప్రతీ మ్యాచ్‌లో నాపై భారీ అంచనాలు ఉండేవి. ఇది నాలో ఒత్తిడికి తీసుకొచ్చింది. ఈ బాధ్యతలు పక్కన పెట్టేసి, హ్యాపీగా క్రికెట్ ఆడాలనుకున్నా. అందుకే నేను కెప్టెన్సీ బాధ్యతలు వదులుకున్నా. ఇప్పుడు నిజంగా స్వేచ్ఛగా ఆడుతున్నా. ఈ సీజన్‌లోనూ నిలకడగా పరుగులు సాధిస్తున్నా' అని విరాట్ పేర్కొన్నాడు.కాగా, ప్రస్తుత ఐపీఎల్ సీజన్?లో విరాట్ అదరగొడుతున్నాడు. ఇప్పటివరకు 11 మ్యాచ్?ల్లో 63.13 యావరేజ్?తో 505 పరుగులు చేసి టాప్?లో కొనసాగుతున్నాడు. ఇందులో 7 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ సైతం విరాట్ దగ్గరే ఉంది.


## సిరాజ్‌కు రోహిత్ గిఫ్ట్..

2025 ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ మరో కీలక పోరుకు సిద్ధమైంది. సొంతగడ్డ వాంఖడేలో మంగళవారం గుజరాత్ టైటాన్స్‌తో ఢీ కొట్టనుంది. ఆ నేపథ్యంలో ఇరుజట్ల ఆటగాళ్లు ప్రాక్టీస్ సెషన్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే ఈ కీలక పోరుకు ముందు ముంబయి స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ, గుజరాత్ పేసర్ మహ్మద్ సిరాజ్‌కు ఓ సర్?ప్రైజ్ ఇచ్చాడు. బౌలర్ సిరాజ్‌కు రోహిత్ శర్మ డైమండ్ రింగ్ అందించాడు. గతేడాది భారత్ టీ20 వరల్డ్?కప్ ఛాంపియన్?గా నిలిచిన జట్టులో సిరాజ్ కూడా సభ్యుడు. అయితే వరల్డ్‌కప్ టైటిల్ సాధించిన సందర్భంగా ఆటగాళ్లకు బీసీసీఐ వజ్రపు ఉంగరాలు బహుకరించింది. ఈ ఉంగరాలను నమన్ అవార్డ్స్ ఈవెంట్?లో అందరికీ అందించింది. కానీ ఆ ఈవెంట్‌కు సిరాజ్ హాజరు కాలేదు. దీంతో అది వాయిదా పడుతూ వచ్చింది.తాజాగా ముంబయి- గుజరాత్ మ్యాచ్‌కు ముందు సిరాజ్‌కు రోహిత్ శర్మ టీమ్ఇండియా కెప్టెన్ హోదాలో ఆ ఉంగరాన్ని అందించాడు. ఈ వీడియోను బీసీసీఐ అఫీషియల్?అకౌంట్‌లో షేర్ చేసింది. 'టీ20 వరల్డ్?కప్?లో సిరాజ్ అందించిన సేవలకుగాను కెప్టెన్ రోహిత్ నుంచి స్పెషల్ రింగ్ అందుకున్నాడు' అని రాసుకొచ్చింది. 18 క్యారెట్ల బంగారంతో డిజైన్ చేసిన ఈ ఉంగరంలో ప్లేయర్ పేరు, జెర్సీ నెంబర్ ఉంటాయి. ?కాగా, బర్బడోస్ వేదికగా 2024 జూన్ 30న జరిగిన ఫైనల్?లో సౌతాఫ్రికాపై టీమ్ఇండియా 7 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో 17ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్ పొట్టి కప్ ఛాంపియన్?గా నిలిచింది. ఈ విజయానికి గుర్తుగా బీసీసీఐ జట్టులోని ఆటగాళ్లందరికీ ఈ ప్రత్యేకమైన ఉంగారాలు అందించింది.ప్రాక్టీస్ సెషన్?లో ఇరుజట్ల ఆటగాళ్లు సరదాగా చిల్ అవుతున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఆయా ఫ్రాంచైజీలు సోషల్ మీడియాలో షేర్ చేశాయి. కాగా, ఈ మ్యాచ్?కు వర్షం ముప్పు పొంచి ఉందని తెలుస్తోంది. తాజాగా సన్?రైజర్స్- దిల్లీ మ్యాచ్?కు కూడా వర్షం కారణంగా రద్దైంది.



# సన్ రైజర్స్ కథ కంచికి..

### టైటిల్ గెలవాలనే కలపై వరుణుడు నీళ్లు



సన్‌రైజర్స్ హైదరాబాద్ పాలిట వర్షం విలన్‌గా మారిందిబీ టైటిల్ గెలవాలనే కలపై వరుణుడు నీళ్లు చల్లేశాడు. సోమవారం వర్షం కారణంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ రద్దు అయింది. ఈ మ్యాచ్‌లో, హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. బ్యాటింగుకు దిగిన ఢిల్లీ జట్టు కేవలం 133 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఢిల్లీ ఇన్నింగ్స్ పూర్తయిన వెంటనే మ్యాచ్ సమయంలో వర్షం పడటంతో హైదరాబాద్ జట్టు బ్యాటింగ్ కు దిగలేకపోయింది. దీని తరువాత, మైదానం చాలా చిత్తడిగా ఉండటంతో, అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేయాలని నిర్ణయించుకున్నారు, ఇరు జట్లకు చెరొక పాయింట్ ఇచ్చారు.సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇప్పటివరకు ఐపీఎల్‌లో మొత్తం 11 మ్యాచ్‌లు ఆడింది, వాటిలో ఆ జట్టు కేవలం మూడు మ్యాచ్‌లు మాత్రమే గెలిచింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయ్యింది. ప్రస్తుతం, 7 పాయింట్లతో నిలిచింది. అయితే ప్రస్తుత సీజన్‌లో సన్ రైజర్స్ ఆడాల్సిన మ్యాచులు కేవలం మూడు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ మ్యాచ్‌లు అన్నింటిలో గెలిచినా, సన్ రైజర్స్ కేవలం 13 పాయింట్లకు మాత్రమే చేరుకుంటుంది. అదే సమయంలో, ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ పాయింట్ల పట్టికలో 14 లేదా అంతకంటే ఎక్కువ పాయింట్లను కలిగి ఉన్నాయి. అటువంటి పరిస్థితిలో, సన్ రైజర్స్పాయింట్ల పట్టికలో టాప్-4కి చేరుకోలేదు. దీని కారణంగా, సన్ రైజర్స్ ప్లేఆఫ్ రేసు నుండి అధికారికంగా నిష్క్రమించినట్లే. అలాగే టైటిల్ గెలవాలనే వారి కల చెదిరిపోయింది. వర్షం పడకపోతే, సన్ రైజర్స్ మ్యాచ్ గెలిచి ఉంటే, ప్లేఆఫ్‌లపై వారి ఆశలు చెక్కుచెదరకుండా ఉండేవి, కానీ అది జరగలేదు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రారంభంలోనే వికెట్లు పడ్డాయి. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు చాలా తక్కువ స్కోరుకే ఆలౌట్ అవుతుందని అందరూ భావించారు. ఆ తర్వాత అశుతోష్ శర్మ, ట్రిస్టన్ స్టబ్స్ 82 పరుగుల ఇన్నింగ్స్ ఆడి జట్టు స్కోరును 100 పరుగుల మార్కును దాటించారు. నిర్ణీత 20 ఓవర్లలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 133 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో పాట్ కమ్మిన్స్ నాలుగు ఓవర్లలో 19 పరుగులిచ్చి మూడు ముఖ్యమైన వికెట్లు పడగొట్టాడు. జయదేవ్ ఉనద్కత్, ఇషాన్ మలింగ, హర్షల్ పటేల్ చెరో వికెట్ తీశారు. సన్ రైజర్స్ బౌలర్ల విజృంభణ కారణంగా ఢిల్లీ జట్టు పెద్దగా స్కోరు చేయలేకపోయింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609